నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 23, నవంబర్ 2022 16 పేజీలు





2లో...

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

భువనగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త : ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మండల, జిల్లా స్థాయి సమావేశాలకు పూర్తిస్థాయి సమాచారంతో అధికారులు హాజరుకావాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి ఆదేశించారు.

### ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ..

# కూలీలు



**ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి**

**ఉపాధి పని దినాల పెంపునకు డిమాండ్**

నడిగూడెం, ప్రభాతవార్త : గ్రామాల్లో వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించారు. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా వ్యవసాయ రంగంలో యంత్రాల వినియోగం అధికమవడంతో పనులు లేక ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో కుటుంబాలు గడవక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువ శాతం వ్యవసాయ కూలీలే ఉన్నారు. ప్రతి ఏటా వానాకాలం సీజన్ ప్రారంభమైన నాటి నుండి తిరిగి యాసంగి సీజన్ పూర్తి అయ్యే వరకు ఏదో ఒక పని దొరికేది. ప్రస్తుతం యంత్రాల వినియోగం రోజు రోజుకు అధికమవుతుండడంతో ఉపాధి కోల్పోయి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు.



2 లో..



గుండాల, ప్రభాతవార్త : ఆసరా పెన్షన్ల మంజూరులో అనేక చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. నిలువనీడ లేని నిరుపేదలను అక్కున చేర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆసరా పెన్షన్ మంజూరుకు అంకురార్పణ చేసింది. ఆశయం ఎంతో మహోన్నతమైనప్పటికీ అధికారుల అలసత్వంతో అర్హులైన లబ్దిదారుల దరికి పెన్షన్ చేరడంలేదనే ఆరోపణలు లేకపోలేదు.

### అవ్వలకు తప్పని..

# కన్నీళ్లు

2 లో..

ఒక కుటుంబంలోని ఆడకూరుతు పెళ్లై పదేళ్లు దాటిపోయిన తర్వాత భర్త స్వయం కృషితో తనపేరిట 4 చక్రాల వాహనం రిజిస్ట్రేషన్ చేసుకుంటే నిలువ నీడలేని కన్నతండ్రికి పెన్షన్ మంజూరి నోచుకోని సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. మరొక అడుగు ముందుకు



**ఆసరా పింఛన్ అందక ఇబ్బందులు**

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

## మైసూర్ ప్రతినిధి బృందం పర్యటన



## భార్యపై అనుమానంతో కత్తితో దాడి

2లో..

పెన్‌పహాడ్, నవంబర్ 22, ప్రభాతవార్త: భార్యపై అనుమానంతో భర్త కత్తితో దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బుచ్చి రాములమ్మ కుమార్తె బుచ్చి రజిత వివాహం కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన ఇరుగుదిండ్ల సైదులుతో గత ఐదు సంవత్సరాల క్రితం జరుగగా వివాహం జరిగిన 6 నెలల నుండి అక్రమ సంభందం వున్నదని అనుమానంతో భర్త సైదులు శారీరకంగా

### భవిత కేంద్రంలోని ప్రత్యేకావసరాల

# విద్యార్థులకు ఊరట

**కలెక్టర్ పమేలా సత్పతితో సమావేశం**

10లో...

- 6-10 తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత మార్కుల తగ్గింపు
- వార్షిక పరీక్షకు 80 నిమిషాల సమయం అదనం
- మానసిక, శారీరక సమస్యలున్న వారికి 10 మార్కులు
- మిగతా వారికి 20 మార్కులు



2 లో..

## ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కూలీలు

(మొదటి పేజీ తరువాయి..)

కరిగట్టు చేసే దగ్గరి నుండి మొదలుకుని పంట నూర్పిడి వరకు యంత్రాలనే వినియోగిస్తున్నారు. వరి సాగు చేసిన రైతులు కూడా త్వరగా వ్యవసాయ పనులు పూర్తి అవ్వాలనే ఉద్దేశ్యంతో యంత్రాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ కూలీలను పనులకు పిలిచే నాధుడే కరువయ్యారు. ఒకటి, రెండు గ్రామాల్లో మినహాయిస్తే రైతులకు వ్యవసాయ కూలీలతో పని లేకుండా పోయింది. వ్యవసాయంలో వెదజల్లే పద్ధతిని కూడా రైతులు అనుసరిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో కూలీలకు నాట్లు వేసే అవకాశం కూడా లేకుండా పోయింది. వరి కోత, పంట నూర్పిడి యంత్రాలు, కలుపు తీసే యంత్రాలు తదితర మిషనరీ వ్యవసాయ రంగంలో ప్రవేశపెట్టడంతో రైతులు సైతం వాటి పట్ల ఆసక్తి చూపుతున్నారు. ప్రధానంగా ఈ వానాకాలం పంటల సాగు, వరి కోతలు, పంట నూర్పిడి తదితర అంశాలను పరిశీలిస్తే ఒకటి, రెండు చోట్ల తప్ప ఎక్కడా వ్యవసాయ కూలీలను ఉపయోగించిన దాఖలాలు కనిపించడం లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి పనులకు పలువురు వ్యవసాయ కూలీలు వెళ్తున్నారు. సంవత్సరంలో 100 రోజులు మాత్రమే పనులు కల్పిస్తుండడంతో అంతగా ఆదాయం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి పని దినాలను 100 నుండి 200 రోజులకు పెంచాలని ఒక వైపు వ్యవసాయ కార్మిక సంఘాలు, మరో వైపు రాజకీయ పక్షాలు ఆందోళనలు చేసు_న్నప్పటికీ ఫలితం కలగడం లేదు. వేసవి కాలంలో 3-4 మాసాలు మినహాయిస్తే మిగతా రోజులు పనులు దొరకని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో వ్యవసాయ కూలీలు పత్తి, మిరప తదితర పంటలు కోసే సీజన్‌లో సదరు పనులకు వెళ్తున్నారు. ఒక మండలం నుండి మరొక మండలానికి పనుల నిమిత్తం వెళ్లి కొద్దోగొప్పో సంపాదించుకుంటున్నారు. అన్ని చోట్ల పత్తి, మిరప సాగు చేయరు. సాగుకు అనువైన పరిస్థితులు ఉన్న చోట పత్తి, మిరప పంటలు రైతులు సాగు చేస్తున్న సంగతి తెలిసిందే. అయినప్పటికీ కుటుంబాలు గడవాలంటే కూలీలు ఎక్కడికైనా ఉపాధి కోసం వెళ్లక తప్పడం లేదు. మరి కొందరు కూలీలు గ్రామాల నుండి పనుల కోసం పట్టణాలు, నగరాలకు వలస పోతున్నారు. అక్కడే ఉంటూ పనులు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మున్ముందు గ్రామాల్లో వ్యవసాయంపై ఆధారపడిన కూలీల పరిస్థితి మరింత ఆగమ్యగోచరంగా మారే అవకాశాలు లేకపోలేదు. పరిస్థితులను గమనిస్తే యంత్రాల వినియోగం కూడా మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.

## భవిత కేంద్రంలోని ప్రత్యేకావసరాల విద్యార్థులకు ఊరట

**చిట్యాల రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త**

ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో ఆత్మవిశ్వాసం నింపి భరోసా కల్పించేలా విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో భవిత కేంద్రాలకు చేయూతనందిస్తున్నాయి. ప్రత్యేకావసరాల పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుంది. ఇప్పటికే భవిత కేంద్రాల్లో భోదనతో పాటు ఫిజియోథెరపి సేవలను అందిస్తున్నాయి. తాజాగా ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత మార్కులను కుదించింది. పరీక్ష సమయాన్ని పెంచడంతో పాటు కొన్ని మినహాయింపులు ఇచ్చింది. సాధారంగా ఒక్కో సబ్జెక్టులో 35 మార్కులు పొందితేనే ఉత్తీర్ణత సాధించినట్లు పరిగణించేవారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం దివ్యాంగులకు ఒక్కో సబ్జెక్టులో 10, 20 మార్కులు సాధించినా ఉత్తీర్ణులైనట్లే.

**మార్కులు ఎవరెవరికి వర్తింపజేస్తారంటే....**

చిట్యాల మండలంలో 112 మంది ప్రత్యేయక అవసరాలు గల పిల్లలు ఉన్నారు. వీరిలో 84 మంది భవిత కేంద్రంతో పాటు ప్రభుత ్వ, ప్రైవేట్ బడుల్లో చదువుకుంటున్నారు. అందులో దాదాపు 21 రకాల విభాగాలలో ఆరు నుండి పదవ తరగతుల దివ్యాంగ విద్యార్థులకు ఉత్తీర్ణత మార్కులు తగ్గించారు. మూగ, చెవిటి, అంధులు, మెదడు సంబంధిత వ్యాధులు, బుద్ధి మాంధ్యత, మస్తిష్క పక్షవాతం, అంగ వైకల్యం, వెన్నెముక సమస్యలు, గ్రహణ మొర్రి, గ్రహణ చీలిక, మరగుజ్జు, గాయపడిన వారికి ఇది వర్తించనుంది. తీవ్రమైన మానసిక శారీరక సమస్యలు ఉన్న వారిలో వార్షిక పరీక్షల్లో 10 మార్కులు సాధిస్తే ఉత్తీర్ణులైనట్లే. మిగతా వారు 20 మార్కులు సాధించాల్సి ఉంటుంది. పరీక్ష రాసే సమయాన్ని అదనంగా 80 నిమిషాలు ఇవ్వనున్నారు.

**ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి...**

సమగ్ర శిక్షణ అబియాన్ ద్వారా దివ్యాంగుల సౌకర్యార్థం వివిధ రకాల కార్యక్రమాలను విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. దీని కోసం జిల్లా కేంద్రంలో ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటు చేసి నిర్వహిస్తుంది. 2 నుండి 18 ఏళ్ల వయస్సు వారు అర్హులు. అర్హులైన వారికి వీల్ చైర్లు, క్యాలిపర్స్, రోలెటర్, వినికిడి యంత్రాలు, ఎంఐ స్కిట్, చేయి, కాలు విరిగిన వారికి తాత్కాలిక పరికరాలు ఇవ్వనున్నారు.

**దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకే: బోయ శ్రీనివాసులు, భవిత కేంద్రం ప్రత్యేక శిక్షకులు, చిట్యాల**



ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు ఉత్తీర్ణత అయ్యే మార్కులను సర్కారు కుదించడం అభినందనీయం. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకే ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. సమాజంలో చిన్న చూపు చూడకుండా తగిన గౌరవం పెరుగుతుంది. తల్లిదండ్రులు ఇబ్బందులకు గురి కాకుండా వారిపై భాధ్యత పెరుగుతుంది. దివ్యాంగ పిల్లల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వారిలో సమస్యలు ఉన్న వారిని గుర్తించి పరికరాలు అందజేశారు.

**చదువులోనూ ఇతరులతో సమానంగా రాణించగలరు: ఆవుల గీత, ప్రత్యేక ఉపాధ్యాయురాలు, చిట్యాల**



మానసిక, శారీరక, బహుళ వైకల్యం కలిగిన చిన్నారులు పూర్వ స్థితికి వచ్చేలా కేంద్రంలో శిక్షణను ఇస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి వైద్య సేవలతో పాటు విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడం హర్షణీయం. చదువులో అవయవలోపం ఉన్న కూడా ఇతరులతో సమానంగా రాణించగలరని వారిని చూసి ఇతరులు స్ఫూర్తిని పొందేలా ప్రభుత్వం మార్కులు కుదించడం సంతోషమైన విషయం.

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

మంగళవారం ఆయన అధ్యక్షతన జిల్లా సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్, జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి, అన్ని మండలాల జెడ్పిటిసిలు, ఎంపిపిలు అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు. జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును శాఖల వారిగా సభ్యులు అడిగిన ప్రశ్నలు, సందేహాలకు జిల్లా అధికారులు సమాదానమిచ్చారు. ఈ సందర్భంగా సందీప్‌రెడ్డి మాట్లాడుతూ కరీఫ్‌లో ఇప్పటివరకు 306 దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 18,867 మంది రైతుల నుండి రూ.లక్ష 65 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి రూ.85 కోట్లు వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందని, వానాకాలం సీజన్‌లో 4,45,779 ఎకరాల్లో పంటల సాగు జరిగిందని, రైతుబంధు పథకం కింద వానాకాలం 2,33,461 మంది రైతులకు రూ.293 కోట్ల 10 లక్షలు వారి ఖాతాల్లో జమచేయడం జరిగిదని తెలిపారు. వచ్చే యాసంగిలో యూరియా, డిఏపి, కాంప్లెక్స్ తదితర ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద అర్హులైన రైతుల ఖాతాల్లో రూ.18 కోట్ల 14 లక్షలు జమచేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 5,900 ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ సాగుకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 74 పశువైద్య కేంద్రాల ద్వారా సేవలు అందించడం జరుగుతుందని, పాల ఉత్పత్తి పెంచడంలో రైతులకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 161 పెద్ద చెరువులు, 1043 చిన్న చెరువులు ఉన్నాయని తద్వారా 136 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, 10 మహిళా మత్స్యకార్మిక సంఘాలు తద్వారా 8929 మంది జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ సంవత్సరానికి గాను 3 కోట్ల 16 లక్షల చేప పిల్లలను జిల్లాలోని 1117 చెరువుల్లో విడుదల చేయడం జరిగిందని, 12 లక్షల రొయ్య పిల్లలు 9 చెరువుల్లో విడుదల చేయడం జరిగిందని తద్వారా 2395 మత్స్య కార్మికులు ఆర్థికంగా లబ్దిపొందారన్నారు. ఎస్సి,ఎస్టి దివ్యాంగులకు టిఫ్రెడ్ కింద 679 యునిట్లు మంజూరు చేయడం జరిగిందని, మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధిహామి కింద 2,99,000 పనిదినాలు కల్పించి రూ.15 కోట్ల 32 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని, జిల్లాలో 12 లక్షల మొక్కలు నాటే లక్ష్యంగా అన్ని గ్రామ పంచాయతీల్లో నర్సరీ మొక్కలు పెంచడం జరిగిందని తెలిపారు. 50 సదరం క్యాంపులు చేపట్టి 960 మందికి పరీక్షలు నిర్వహించగా 725 మంది అర్హత పొందారన్నారు. మహిళా సంఘాలకు రుణ సదుపాయంగా ఇప్పటివరకు 4843 సంఘాలకు రూ.277 కోట్లు రుణాలు అందించడం జరిగిందన్నారు. మొత్తం 729 ఆవాసాలకు గాను 729 ఆవాసాలు పూర్తిచేయడం జరిగిందని, 356 వైకుంఠ దామాలకు నల్ల కనెక్షన్ ఇవ్వడం జరిగిందని, మితగా 62 వైకుంఠదామాలకు త్వరలో నల్ల కనెక్షన్‌లు ఇవ్వనున్నట్లు 641 ప్రభుత్వ పాఠశాలలకు, 762 అంగన్వాడి పాఠశాలలకు నల్ల కనెక్షన్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. 2022-23 సంవత్సరానికి గాను 8264 మంది గర్భిణీ స్త్రీలు నమోదు చేయడం జరిగిందని, 1872 మంది తల్లులకు కేసిఆర్ కిట్లు అందించినట్లు, జిల్లాలో మొత్తం 428 గ్రామాలకు గాను పంచాయతీలకు ట్రాక్టర్‌లకు ట్రాలీ, ట్యాంకర్లు ఏర్పాటుచేసి గ్రామసీమ అభివృద్ధిలో పయనిస్తున్నామన్నారు. దళితబంధు పథకం కింద ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రిలో 76 కుటుంబాలకు రూ.7 కోట్ల 65 లక్షల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. దళితబంధు పథకం కింద ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో 100 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు 338 కుటుంబాలను గుర్తించడం జరిగిందని, అందులో 336 కుటుంబాలకు యునిట్లు మంజూరు చేయడం జరిగిందని, 328 యునిటు ్ల అమలుపర్చబడ్డాయని అన్నారు. మనఊరు మనబడి కార్యక్రమంలో 251 పాఠశాలలు ఎంపిక కాగా 219 పాఠశాలల్లో పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ మాట్లాడుతూ ఏ కార్యక్రమం చేసినా ప్రజా ప్రతినిధులను బాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. ముందుగానే గ్రామాల్లో సన్న, దొడ్డు దాన్యం పండించే రైతుల వివకాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పివైస్ చైర్మన్ బీక్కు నాయక్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కుడుదుల నగేష్, జెడ్పిటిసిలు సుబ్బారు బీరు మల్లయ్య, పబ్బు నరేందర్ గుప్త, గోలి ప్రనిత పింగల్‌రెడ్డి, ఎంపిపిలు నరాల నిర్మల వెంకటస్వామి, ఎరుకల సుధాకర్‌గౌడ్, నూతి రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అవ్వలకు తప్పని కన్నీళ్లు

వస్తే ఒక తండ్రి నలుగురు కుమారులు ఉండి ఎనిమిది ఎకరాల భూమి ఉంటే తలా రెండు ఎకరాల భూమి పట్టా మార్పిడి పొంది గత పదేళ్లుగా వే రు వేరుగా జీవన పోరాటం సాగిస్తూ రేషన్ కార్డు పొందినప్పటికీ వృద్ధాప్య దశకు చేరిన అవ్వలకు పెన్షన్ మంజూరు కాని సంఘటనలు ఉన్నాయి. ఇది లా ఉండలా రెక్కల కష్టంలో పెంచిన కొడుకు తిండి పెట్టడంలేదని ఒకరు, ఆస్తినంతా రాయించుకుని ఇంటినుండి వెల్లగొట్టారని మరొకరు, ఆకరి రోజుల్లో ఆదరణ కరువైందని మరొకరు ఇలా ఎంతో మంది వృద్ధాప్యంలో ఉన్న అభ్యాగ్యులకు కొండంత బరోసానిచ్చే ఆసరా పెన్షన్ సైతం అధికారులు చేసే తప్పిదాలతో పెన్షన్ మంజురి జాబితాలో చోటు దక్కడంలేదు. గుండెలోతుల్లో ఉన్న కన్నీళ్లతో అనేక మంది బాధితులు అధికారుల కళ్ల ముందు గోడు వెల్లబోసుకుంటున్నా ప్రత్యామ్నాయ మార్గలు చూపకుండా దాటవేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత నాలుగేళ్లుగా కొత్తగా పెన్షన్‌లు మంజూరుకు నోచుకోకపోయినా అగస్టు మొదటి వారంలో నూతన పెన్షన్ పంపిణికి గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఇందులో జిల్లాలో 24,9766 పెన్షన్‌లు మంజూరైతే అందులో గుండాల మండలంలో 1112 పెన్షన్‌లు మంజూరయ్యాయి. మంజూరైన లబ్దిదారులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన గుర్తింపు కార్డులు జారీ చేసి ఒకనెల పెన్షన్‌లు తీసుకున్న లబ్దిదారులు మరుసటి నెల తిరిగి పెన్షన్‌లు పొందడానికి వెళితే మీ పెన్షన్‌లు రద్దయ్యాయంటూ పేర్కొనడంతో ఊటికి కరువై కాటికి దగ్గరవుతున్న అనేక మంది లబ్దిదారులు కనీళ్ల పర్యంతం అయిన సంఘటనలు సైతం లేకపోలేదు. ప్రభుత్వం ఆసరా పెన్షన్‌ల మంజూరులో స్పష్టమైన మార్గదర్శకాలు జారి చేసి అర్హతగలిగిన లబ్దిదారులకు ఆసరా కలిగేలా మరోమారు గ్రామాల వారిగా పెన్షన్‌ల దర ఖాస్తులు కోరి ఏ మేరకు లబ్దిదారులకు బాసటగా నిలుస్తారో వేచిచూడాల్సిందే.

## భార్యపై కత్తితో దాడి

మానసీకంగా వేదించేవాడని దాంతో రజిత గత మూడు సంవత్సరాల నుండి తమ తల్లి ఇంటి వద్ద ఉంటుందని. ఈ నేపథ్యంలో నిందితుడు ఈ నెల 16 వ తారీఖున గ్రామానికి వచ్చి బాదితురాలిపై దాడి చేసి దూషించిన విషయాన్ని గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లగా సింగారెడ్డిపాలెం గ్రామంలో వేరే ఇల్లు కిరాయికి తీసుకొని వుండే విధముగా గ్రామ పెద్దలు తీర్మానం చేశారు. దాంతో కిరాయికి ఉంటుండగా మంగళవారం ఉదయం సుమారు 6 గంటల సమయమున బాదితురాలు ఇంట్లో కత్తితో కూరగాయలు కొస్తుండగా శారీరకంగా కొట్టి, కత్తితో దాడి చేయగా అరుపులు విన్న స్థానికులు వెళ్ళగా నిందితుడు పారిపోయాడని, బాధితురాలని చికిత్స నిమిత్తం 108 ద్వారా సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాదితురాలి తల్లి బుచ్చి రాములమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## జోరుగా కల్తీ మద్యం

**నూతనకల్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గల మద్యం దుకాణా దారులు జోరుగా మద్యం కల్తీకి పాల్పడుతున్నారని వీరిపై చర్యలు తీసుకోవాల్సిన ఆప్కారి అధికారులు సైతం మామూళ్ళ మత్తులో పడి మద్యం కల్తీ కి సహకరిస్తున్నారనే ఊహాగానాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. ఆప్కారి అధికారుల కనుసైగల్లోనే కల్తీ దందా యదేచ్చాగా కొనసాగుతుందని వినియోగదారులు వాపోతున్నారు. దీనికి నిదర్శనమే మండల కేంద్రంలోని తిరుమల వైన్స్ లోసోమవారం జరిగిన సంఘటనయే. ఫ్రెండ్స్ తో కలిసి సంతోషంగా బీరు తాగడానికి వెళ్లిన కొంతమంది వినియోగదారులు హైవార్డ్స్ 5000 బీరును కొనుగోలు చేయగా ఆ బీరులో చెత్త,నాచు రకరకాల పదార్థాలు కనిపించడంతో వినియో గదారులు ఆందోళన చేపట్టి దుకాణదారుల యాజమాన్యాన్ని ఇదేంటని ప్రశ్నించగా వారు దానికి బదులుగా వేరే బీరు ఇస్తాం తీసుకోండి లేదంటే ఏం చేస్తారో చేసుకోండి అని దురుసుగా ప్రవర్తించారు. వినియోగదారులు సంబంధిత ఆప్కారి శాఖకు ఎన్నిసార్లు ఫోన్లు చేసినా స్పందన లేకపో వ డంతో వారు నిరాశకు గురై వాపోయారు. దీని అర్థం ఆప్కారిశాఖవారి, మ ద్యం దుకాణదారుల సమక్షంలోనే మద్యం కల్తీలు జరుగుతున్నాయనివినియోగదారులు ఆరోపిస్తున్నారు.

## మున్సిపల్ సమావేశంలో అధికారులను నిలదీసిన ఈరపాక

భువనగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త :



పురపాలక సంఘంలో మంగళవారం నిర్వహించిన మున్సిపల్ సాదారణ సమా వేశంలో 26వ వార్డు పరిధిలో ఉన్నటువంటి వాటర్, పార్కుల, విద్యుత్ దీపాల, డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్ ఈరపాక నర్సింహ అధికారులను, మున్సిపల్ చైర్మన్‌ను నిలదీశారు. వార్డులో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గత నెల రోజులుగా హౌజింగ్ బోర్డు చివర ఉన్న కాలనీ వాసులకు మంచినీరు రాక ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని వినియోగించుకోలేనటువంటి పరిస్థితిలో ఉనా న్నరని వెంటనే పైప్‌లైన్ పనులను త్వరితగతిగా వేసి ప్రజల ఆవ సరాలు తీర్చాలన్నారు. చిల్డ్రన్ పార్కును పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచి వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. స్మశానవాటికలో ఉన్న ఇబ్బంది దృష్టిలో ఉంచుకుని తక్షణమే స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలని అధికార పాలక పక్షాన్ని సమావేశంలో నిలదీశారు.

## యాదగిరిరెడ్డి సేవలు చిరస్మరణీయం

గుండాల, నవంబర్ 22 ప్రభాతవార్త :



మాజి ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి చేసిన ప్రజా సేవలు చిరస్మరణీయం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిశ్చంద్ర కొనియాడారు. మంగళవారం ఆయన మండలంలోని సుద్దాల గ్రామంలో యాదగిరిరెడ్డి 3వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పీడిత ప్రజల విముక్తికోసం అనేక భూపోరాటాలు నిర్వహించిన ఘనత యాదగిరిరెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అరి ్పంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గూడ ఉపెంద్రరవి, మండల కార్యదర్శి అనంతుల రాంచంద్రయ్య, నాయకులు బత్తిని అయిలయ్య, సత్యనారాయణ, గూడ మదుసూదన్, బత్తుల శ్రీనివాస్, ఎగమాటి విద్యాసాగర్‌రెడ్డి, యామగాని గోపాల్, గడ్డమీది సోమయ్య, దశరథ, యాదయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలు పూడ్చిన సర్పంచ్

అడ్డగూడూర్, నవంబర్ 22 ప్రభాతవార్త :



మండలంలోని దర్మారం, లక్ష్మిదేవికాల్వ గ్రామాల మద్యలో ఆర్ అండ్ బి రోడ్డుపై ఏర్పాడిన రోడ్డు గుంతలను లక్ష్మిదేవికాల్వ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ తన స్వంత ఖర్చులతో ప్రజల ఇబ్బందులు చూడలేక నిత్యం ప్రమా దాలు జరుగుతుండడంతో ఈ గుంతలను పూడ్పించారు. ఆర్ అండ్ బి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని, రెన్యువల్ చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టిరోడ్డును తలపించేలా ఉన్నరోడ్డును తార్‌రోడ్డుగా మార్చాలని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. రాత్రి వేళలో ఈ రోడ్డుగుండా ప్రయాణించాలంటే మరీ ఇబ్బంది మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అన్నెబోయిన గంగరాజు, వల్లంబట్ల రవీందర్‌రావు, బండి నర్సింహస్వామి తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్ల పనులు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త :



మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో 6వ వార్డులో మంగళవారం సర్పంచ్ పర్నె రజిత మల్లారెడ్డి సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్ని వీధుల్లో సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజిలను, మౌళిక సదుపాయాలను, నాణ్యతా ప్రమాణాలతో సమకూర్చుతామన్నారు. ఈ కార్య క్రమంలో వైస్ ఎంపిపి పాక వెంకటేశ్ యాదవ్, ఉపసర్పంచ్ బైరు బాల్‌రాజు గౌడ్, రైతు సంఘం అధ్యక్షులు బైరు లక్ష్మయ్య గౌడ్, తెరాస గ్రామశాఖ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పాలకూర్ల కుమార్ గౌడ్, గుండ్ల బాస్కర్ ముదిరాజ్, కొయ్యడ నర్సింహ గౌడ్, రాజయ్య గౌడ్, షాపాక స్కైలాబ్, గుండ్ల రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తురిబా విద్యాలయాన్ని సందర్శించిన మైసూర్ ప్రతినిధి బృందం

భువనగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త :



వలిగొండలోని కస్తురిబా గాంధి బాలికల విద్యాలాయాన్ని మైసూర్‌కు చెందిన రీజనల్ ఇన్‌స్టూట్ ఆఫ్ మైసూర్ ప్రతినిధి తస్లీమ, చలకురి నవోదయ విద్యాలయానికి చెందిన ప్రతినిధి సుదారాణి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యా విదానం, మౌళిక వసతులు పరిశీలించి తల్లి దండ్రులతో, ఉపాద్యాయులతో మాట్లాడారు. కస్తురిబా విద్యాలయంలో జరుగుతున్న విద్యావిదానం, వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని వారి చాంబర్‌లో కలుసు కున్నారు. వారి వెంట జిల్లా జనరల్ ఈక్విటీ కోఆర్డినేటర్ నిర్మలజ్యోతి, వలిగొండ కెజిబివి సెక్షన్ ఆఫీసర్ భవాని పాల్గొన్నారు.

## బీమనపల్లి చెరువులో చేప పిల్లల పంపిణి

భూదాన్‌పోచంపల్లి రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త :



మండలంలోని బీమనపల్లి చెరువులో చేప పిల్లల పంపిణి కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ చెరువుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి 2 లక్షల 26 వేల చేప పిల్లలు వైస్ ఎంపిపి పాక వెంకటేశ్ చేతుల మీదుగా చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం వల్ల ముదిరాజ్‌లు, పెంపకం దారులు బాగుపడతారన్నారు. ఈ కార్యక్రమంలో రవినాయక్, చెక్క అశోక్, చెక్క రవి, లక్ష్మినారాయణ, రాజు, నాసయ్య, సుధాకర్, హరికృష్ణ, జగ్గులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

నూతనకల్, నవంబర్ 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మన్యం సైదులు, 12వ వార్డు సభ్యురాలు మన్యం మంగమ్మ, రామస్వామి రామ్మూర్తి, నాగరాజు, నరేందర్, నరేష్ లు పిఎసి ఎస్ చైర్మన్ కనకటి వెంకన్న ఆధ్వర్యంలో హైదరాబాదులో మంగళవారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. వీరితోపాటు 30 మంది నాయకులు పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ గౌడ్, నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ మన్యం రమేష్ తదితరులు ఉన్నారు.

## తెరాసలో భారీగా చేరికలు

ఆలేరు టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త:



నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారద్యంలో అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం న ఆలేరు నగర పురపాలక న్యూ శాంతి నగర్ 3వ ,6వ వార్డు బేడా బుడుగా జంగల కాలనీ నుండి బీజేపీ పార్టీ కాంగ్రెస్ పార్టీ నుండి నాయకులు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యర్యంలో యాదగిరిగుట్ట మహేందర్ రెడ్డి నివాసం లో ఆలేరు మాజి వార్డు మెంబర్ మోతె తిరుపతి, తూర్పటి అబ్బులు, మోతె కనకయ్య, పడతాం నర్సింహా, మోతె చంద్రశేఖర్, సమ్మయ్య తదితరులు డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి సమక్షంలో తెరాస పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమిది రవీందర్ గౌడ్, కౌన్సిలర్ బేతి రాములు, జుకంటి ఉప్పలయ్య, పత్తి వెంకటేష్, జాషువా పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారి రైతులకు అవగాహన

ఆత్మకూర్ ఎస్, నవంబర్ 22, ప్రభాతవార్త:

ఆత్మకూర్ ఎస్ మండలంలోని కోటపహాడ్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి రామారావు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో జిల్లా వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ రైతులందరూ దాన్యాన్ని 17 శాతం తేమ ఉండేవిధంగా ఆరబెట్టి మద్దతు ధర పొందవలసిందిగా సూచించడం జరిగింది. అలాగే పంట కోత ప్రయోగాలపై రైతులకు అవగాహన కలిగి ఉండాలి అని తెలియజేశారు . కోట పహాడ్ గ్రామంలోని కుదురుపాక లింగయ్య పత్తి చేనులో పంట కోత ప్రయోగం నిర్వహించి, క్షేత్రస్థాయిలో పంట అంచనా వేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య ,మండల గణాంక అధికారి నరసింహారావు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి బాలాజి రైతులు పాల్గొన్నారు.

## క్షతగాత్రునికి ఆర్థిక చేయుత

వలిగొండ, నవంబర్ 22 ప్రభాతవార్త :



మండలంలోని నాతల్లగూడెం గ్రామానికి చెందిన ఉద్దగిరి శివ కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి స్వంత నిధులతో అందించిన రూ.20 వేలు మంగళవారం గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల బాలేశ్వర్, ఎంపిటిసి మోటె నరి ్సంహులు అందించారు. ఈ కార్య క్రమంలో ఉద్దగిరి బాస్కర్, సైదులు, ఉపసర్పంచ్ పొట్టోల్ల పార్వ తమ్మ, మోటె రాములు, ఉద్దగిరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public are hereby informed that **Sri. GUDDATI SHIVA KUMAR W/o Sri. GUDDATI RAMASWAMY,** aged about 36 years, Occ: Business, R/o. Plot No.330/B/P/I Part, R.K.R. Society, Sainathpuram, Dr. A.S.Rao Nagar, Secunderabad, Telangana State, has approached the Maredpally Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Sri. GUDDATI SHIVA KUMAR** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House No.10-108/2, admeasuring 121 Sq.yds., or 100.420 Sq.mts., (House constructed plinth area 200 Sft., RCC Roof) Situated at Block No.09. Achampet Village and Mandal, Nagarkurnool District under Achampet Municipality, Regn. Sub-Dist: Achampet, Regn. Dist: Mahaboobnagar District, Telangana State and bounded by: North: House of Balaswamy, South: Road, East: Road, West: Others House.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

## డివిజన్‌స్థాయిలో విద్యార్థులకు చెకుముకి పోటీ పరీక్షలు

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త*

జిల్లా జనవిజ్ఞానవేదిక అధ్వర్యంలో మంగళవారం డివిజన్‌స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు స్థానిక జడ్‌పిహెచ్‌ఎస్ బకాల్‌వాడలో మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీసేందుకు ఇలాంటి పరీక్షలు ఎంతో దోహద పడుతాయన్నారు. పరీక్షల్లో ప్రథమ-ప్రభుత్వపాఠశాల మిర్యాలగూడ, ద్వితీయ జడ్‌పిహెచ్‌ఎస్-తుంగపాడ్, జడ్‌పిహెచ్ ఎస్-అన్నారం, ప్రభుత్వ పాఠశాలల అంగ్లమీడియంలో జడ్ పిహెచ్ ఎస్-యాదాగ్రపల్లి, జడ్‌పిహెచ్‌ఎస్ బకాల్‌వాడ, టిఎస్ మోడల్‌స్కూల్, ప్రైవేట్ ఇంగ్లీష్‌మీడియం విభాగంలో ఎస్‌పిఆర్ హైస్కూల్, అబ్యాస్ టెక్నోస్కూల్, కాకతీయ హైస్కూల్ సాధించి నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బండ వెంకట్‌రెడ్డి, జెవివి జిల్లా సీనియర్ నాయకులు రమణారెడ్డి, కోల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంపాటి అమరయ్య, పాలాయి శ్రీనివాస్, కోటనాయక్, టిఎస్ యూటిఎఫ్ పట్టణ అధ్యక్షులు మధుసూదన్, కర్నాటి శ్రీనివాస్‌రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిసి గురుకులాల సమస్యలను పరిష్కరించాలి: జీడయ్యయాదవ్

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త*

పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న విద్య, వసతుల్లో భాగంగా ఏర్పాటు చేసిన బిసి గురుకుల పాఠశాలలో కనీస వసతులు లేవని, వాటిని వెంటనే పరిష్కరించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పగిడి జీడయ్యయాదవ్ అన్నారు. నల్లగొండ కలెక్టరేట్ ప్రజావాణిలో ఈ మేరకు అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ కెజి-టూ పిజి విద్యను ఉచితంగా అందించేందుకు బిసి గురుకులాలకు ప్రభుత్వం సొంత భవనాలు ఏర్పాటు చేయకపోవడంతో ఒకే భవనంలో రెండు, మూడు పాఠశాలలు నిర్వహిస్తున్నందున ఇరుకైన గదుల్లో బోధన సరిగా జరగక వసతులు అరకొరగా ఉన్నా యన్నారు. అయన లింగరాజు, సైదారాజు, వెంకటేశ్వర్లు, మంజుల, శ్రీను, రాజులున్నారు.

## మార్కండేయ దేవాయలంలో వనబోజనాలు

*భువనగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త :*

పట్టణంలోని మార్కం డేయ దేవాల యంలో కార్తీక మాస వన భోజన కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున పద్మ



శాలి కులస్తులు పాల్గొన్నారు. అలాగే అయ్యప్ప స్వాములు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు గుండు బిక్షపతి, సీనియర్ నేత సుంచు నాగభూషనం, ఎలిమినేటి కుమార్, కైరంకొండ మదు, చిట్టిపోలు శ్రీధర్, లింగం గురుస్వామి, రాంపల్లి చంద్రం, బిక్షపతి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ దీక్షను విజయవంతం చేయండి

*భువనగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త :*

దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినా పేదరికం తగ్గడంలేదని దనవంతుడు మరింత దనవంతుడు అవుతున్నాడని దీనికి పాలకులే ప్రధాన కారణమని ప్రజా సంఘాల ఐక్యవేధిక జిల్లా అధ్యక్షులు బట్టు రాంచంద్రయ్య పేర్కొన్నారు. స్థానిక ఎస్వి కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకులు ఎన్నికల ముందు ప్రజలకు ఉచిత పథకాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో ప్రజలకు నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందించాలని కోరారు. అందుకు విరుద్ధంగా పాలిస్తున్న పాలకుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 23న జిల్లా కేంద్రంలో అమరవీరుల సంస్మరణ స్తూపం వద్ద ఎన్నాళ్లు, ఎన్నేళ్ల పేరుతో జరిగే ప్రజా సంక్షేమ దీక్షను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీశైల మల్లన్న కురుమ, రావుల రాజు, కొడారి వెంకటేశ్, వీరబోయిన నాగభూషనం, రచ్చ హరి, నల్లమాస కుమార్, బూడిద జాని తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులకు పట్టాలివ్వాలి

### -మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

*మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త*

పోడుభూముల సర్వే పారదర్శకంగా చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ అధికారులు శాటిలైట్ సర్వే కాకుండా క్షేత్రస్థాయిలో విచారించి అర్హులకు పట్టాలు ఇవ్వాలన్నారు. సర్వే గడువు డిసెంబర్ వరకు పొడిగించి గిరిజనులతో పాటు అన్ని వర్గాల వారికి హక్కులు కల్పించాలన్నారు. అదే విధంగా డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పంచాలని, సొంత స్థలం ఉన్న వారికి రూ.5లక్షల అర్థిక సహాయం అందించాలని కోరారు. ఐకెపి కేంద్రాల్లో వసతులు కల్పించి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు



చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ డబీ్బకార్ మల్లేష్, జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, గౌతమ్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి సహాయనిధి(సిఎంఅర్‌ఎఫ్) చెక్కులు పేదలకు ఎంతో వరంలాంటిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళ వారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా 26మందికి మంజూరైన రూ.8లక్షల 30వేల విలువ గల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-అప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, రైతు సంఘం మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణా కర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, సర్పంచులు భాణావత్ లలితాసక్రునాయక్, చిర్ర మల్లయ్యయాదవ్, ఎలకాని సుజాతరమణ, కౌన్సిలర్ జావిద్, నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, మాజీద్, మన్నెం మనోహర్‌రెడ్డి, ఖాదర్, దుర్గారావు, జక్క నాగేశ్వర్‌రావు, యాదగిరి, ఫయాజ్, నాగరాజు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

*త్రిపురారం, నవంబర్ 22 ప్రభాతవార్త*

జీవితంలో విద్యార్థిదశ కీలమని,తల్లిదండ్రుల తరువాత గురువులే స్థానమని, వారు నేర్పె విద్యాబుద్ధులను చక్కగా నేర్చుకొని వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను ఇలాంటి కార్యక్రమాల ద్వారా వెలికితీయవచ్చునని జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు మక్లానాయక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో జనవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి చెకుముకి ప్రతిభ పరీక్షలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలతో పాటు అల్ఫా, లిటిల్‌ప్లవర్, కెజిబిబి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభ పరీక్షాల్లో విద్యార్థులు పది అంశాల్లో చక్కని ప్రతిభకనబరిచినట్లు అయన తెలిపారు. చెన్నాయిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానం, కెజిబిబి విద్యార్థులకు ద్వితీయస్థానం సాధించినట్లు తెలిపారు. అదే విధంగా త్రిపురారం హైస్కూల్ విద్యార్థులు ప్రథమ, మోడల్‌స్కూల్ విద్యార్థులు ద్వితీయస్థానాన్ని, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో అల్ఫా విద్యార్థులు ప్రథమ, లిటిల్‌ప్లవర్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జిల్లాస్థాయిలో పరీక్షల్లో పాల్గొంటారన్నారు. ప్రతిభకనబర్చిన విద్యా ర్థులను యుటిఎఫ్ మండల అధ్యక్షులు సైదులు, జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, శంకర్‌నాయక్, దరశరథనాయక్, ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు అభి నందించారు.



## సమిష్టిగా పట్టణ అభివృద్ధికి కృషి చేద్దాం

*భువనగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త :*



సమిష్టిగా పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో కమిటి సమావేశ మందిరంలో సాదారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కమీషనర్ నాగిరెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజెండాలో పొందుపర్చిన 12 అంశాలను చర్చించి 11వ అంశాలను ఏకగ్రీవంగా ఆమోదం తెలుపగా ఒక అంశాన్ని వాయిదా వేయడం జరిగింది. తదనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వార్డు సభ్యులందరూ తమ వార్డులకు సంబందించి సలహాలు, సూచనాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కుశంగల ఎల్లమ్మ, నాయిని అరుణ, ఆబోతుల కిరణ్‌కుమార్, తుమ్మల అనురాధ, దిడ్డికాడి భగత్, పంగారెక్కల స్వామి, నల్లమాస సుమ, పోత్నక్ ప్రమోద్‌కుమార్, జిట్ట వేణుగోపాల్‌రెడ్డి, ఊదరి లక్ష్మి, జనగాం కవిత, కడారి ఉమాదేవి, వడిచర్ల లక్ష్మి, పచ్చాల హేమలత, ఉదయగిరి విజయ్‌కుమార్, బొర్ర రాఖేష్, పడిగెల రేణుక, రత్నపురం బల్‌రాం, ఈరపాక నర్సింహా, నజిమా నస్రీన్, కోళ్ల దుర్గాభవాణి, తంగళ్లపల్లి శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

*వలిగొండ, నవంబర్ 22 ప్రభాతవార్త :*

ప్రభుత్వ అసంఘటిత కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వెంకటేశం పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో యాదగిరిగుట్టలో నిర్వహించే రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలంటూ బైక్‌ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ కార్మిక హక్కులకై నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం ఏఐటియుసి అని కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం 55 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికుడికి రూ.5000 పెన్షన్ ఇవ్వాలని



డిమాండ్ చేశారు. అనంతరం రామన్నపేట మాజి శాసనసభ్యులు గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో యానాల దామోదర్‌రెడ్డి, బోడ సుదర్శన్, పోలపాక యాదయ్య, ఎలగందుల అంజయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎండి .ఇమ్రాన్, ఎల్లంకి మహేష్, బలికె మొగులయ్య, మేడి జలెందర్, సుద్దాల సాయికుమార్, చేగూరి పాపయ్య, సల్వాద్రి రవీందర్, కట్కు యాదగిరి, బీమగాని శ్రీను, బందెల ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియూసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి: పల్లా దేవేందర్‌రెడ్డి

నాగార్జునసాగర్, నవంబర్ 22 ప్రభాతవార్త: నవంబర్ 27,28,29 తేదీలలో యాదగిరి గుట్టలో జరిగే ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర 3వ మహా సభలను జయప్రదం చేయాలని ఏఐట ియుసి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన హాస్పిటల్ కాంట్రాక్ట్ స వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. 103ఏండ్ల పోరాట చరిత్ర కలిగిన ఏకైక సంఘం ఏఐటియుసి అని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ పెట్టుబడిదారుల కొమ్ముకాస్తుందని దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలు పు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవ లంబిస్తున్న



కార్మిక ప్రజా వ్యతిరేక విధానం తిప్పి కొట్టేందుకు కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని దాని వల్ల కార్మికుల జీవితాలు దుర్భరంగా మారు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రక్షణ చట్టాలు కల్పించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని ఆయన అన్నారు. హాస్పిటల్ కార్మికుల వేతనాలను తక్షణమే పెంచాలని, జీవో నెంబర్ 21ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. 27వ తేదీన యాదగిరిగుట్టలో రాష్ట్ర మహాసభ సందర్భంగా జరిగే కార్మికుల ప్రదర్శన, బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లా యిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు కోటేశ్వం ారావు, హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్య క్షులు ఆర్.శంకర్, కార్యదర్శి లోకేశ్వర్‌రెడ్డి, శ్యాం, దేవయయ, దుర్గయ్య, మోహన్, లక్ష్మయ య, కొండల్, సతీష్, పాపయ్య, కుమారి, బచ్చామ్మ, లక్ష్మి, నాగరత్నమ్మ, మంగ్తి, జమీర్, కాశమ్మ, జూబ్లీ తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి , నవంబర్ 22 ప్రభాతవార్త



మండంలో ఇటీవలి వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.అక్కెనపల్లి గ్రామంలో ఇటీవలి అనారోగ్యంతో మరణించిన కదారి గట్టు కుటుంబ సభ్యులను పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అదే గ్రామానికి చెందిన మర్రి లింగయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిప్పలపల్లి గ్రామంలో పాటి వెంకట్ రెడ్డి తండ్రి పాటి మల్లారెడ్డి ఇటీవలి మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రా ంరెడ్డి, కుమార్ ఆయా గ్రామాల కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొట్టడంతో బోల్తాపడిన ఆటో

## ఒకరు మృతి, పలువురు గాయాలపాలు

నార్కట్‌పల్లి , నవంబర్ 22 ప్రభాతవార్త

జీవనాధారం నిమిత్తం ఆటో నడుపుకుంటూ కాలంగడుపుతున్న వ్యక్తి లారీ డ్రైవర్ అజాగ్రత్తతో తిరిగిరాని లోకాలకు వెళ్ళిన సంఘటన మంగళవారం నార్కట్‌పల్లిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాలకు చెందిన మద్ది లింగయ్య తండ్రి మారయ్య (56) సంవత్సరాలు, వృత్తిరిత్యా ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. అదే క్రమంలో మంగళ వారం చిట్యాల నుండి నల్లగొండకు ప్యాసింజర్లతో వెళుతుండగా యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఎపి24టిఏ3639 నెంబర్‌గల లారీ అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వెనుకనుండి ఢీకొట్టగా ఆటో బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు గుండ్లపల్లి లలిత, జోగు యాదగిరి,



ఇడమోని రామ లక్ష్మయ్య, అలివేలు, విజయ జోషి, గ్యార స్వస్తిక్‌లకు రోడ్డు గాయాలు అవ్వగా డ్రైవర్ మద్ది లింగయ్యకు తీవ్రగాయాలయ్యాయి. వారిని వెంటనే చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా లింగయ్య పరిస్థితి విషమించగా మెరుగైన చికిత్స కు హైద్రాబాదు తరలిస్తుండగా అతను మృతి చెందాడు. మృతుని కుమారుడు ఫిర్యాదు మూరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు , ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు.

# ర్త్రాష మహాసభలను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్ నవంబర్ 22 ప్రభాతవార్త:



ఈ నెల 26న తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం అనుబంధం రాష్ట్ర మహాసభలను సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వ హిస్తుండగా ఈ సభలను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంగం మండల అధ్యక్షులు గుంజా దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళ వారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో కార్మికులతో కలిసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు ఈ మహాసభల్లో గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవటం జరుగు టుందని, అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలని కోరారు భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాలు కేటాయించిన నిధులను పక్కదారి మల్లించి, వారికిచ్చే క్లైమ్లను నిర్లక్ష్యంగా నిదానంగా అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రబుత్వం నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులపుట్టగొడుతున్నాయని అందొళన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను యధావిధిగా ఉంచి కార్మికుల క్లయములను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్మికులు సిహెచ్ సైదులు, గోవిందరాజు, అంజయ్య, ఎం సతీష్, శివ, వేణు, గోపి, సైదయ్య, కృష్ణయ్య, రాములు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రం ఆవిష్కరణ

నార్కట్‌పల్లి , నవంబర్ 22 ప్రభాతవార్త



దేశ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా నార్కట్‌పల్లి మండలంలో నిత్యజాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ప్రారంభించి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా శతదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించడానికి కమిటి సభ్యులు సన్నాహాలు చేస్తున్నారు.ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలంటూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఆహ్వానం అందించి ఉత్సవాల కరపత్రికను ఆయనతో ఆవిష్కరింపజేశారు నిత్య జాతీయ గీతాలాపన జనగణమన కమిటి అధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహ్మా, మరియు కమిటి సభ్యులు.అదే విధంగా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు గోలి అమరేందర్ రెడ్డి, నల్లగొండ జనగణమన కమిటి సభ్యులు దోసపాటి శ్రీనివాసులులకు ఆహ్వానాలు అందజేశామని కమిటి సభ్యులు తెలిపారు. కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించి బహుమతులను అందజేస్తామని అన్నారు.కార్యక్రమంలో పసునూరి చంద్రశేఖర్, సైదులు, మల్లెబోయిన సైదులు, శాంతి రెడ్డి, బొబ్బలి దేవేందర్, మేడబోయిన శ్రీను, వెంకట్ రెడ్డి, సలీం పాల్గొన్నారు.

# విద్యార్థులు దురవ్యసనాలకు బానిసలు కాకూడదు

నార్కట్‌పల్లి , నవంబర్ 22 ప్రభాతవార్త



విద్యార్థులు 10వ తరగతి అనంతరం కళాశాలల్లో విద్యకు ప్రాముఖ్యత నివ్వాలి కానీ ఎవరి ప్రభావంతోనే దుర్వ్యసనాలకు బానిసలు కాకూడదని, మరీ ముఖ్యంగా కాలేజీలలో ర్యాగింగ్ కు పాల్పడవద్దని స్థానిక ఎస్సై బి.రామకృష్ణ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని స్పూర్తి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎలువంటి అసాంఘీక కార్యకలాపాలకు కూడా మద్దతు ఇవ్వవద్దని, వారికి బానిసలు కాకూడదని ఆయన అన్నారు.ఎక్కడైనా అటువంటి సంఘటనలలో విద్యార్థుల ప్రమేయం ఉందని తెలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో పాఠశాల కరెస్పాంటెండ్ సాగి శైలేందర్ కుమార్, అధ్యాపకులు , విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలు

నాగార్జునసాగర్, నవంబర్ 22 ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీ సాయి బాబా మందిరంలో బుధ వారం సత్యసాయి బాబా 97వ జయంతిని పురస్కరించుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు ఆలయ అర్చకులు పోచం బొట్ల శంకర్‌శర్మ నిర్వ హిస్తున్నట్లు ఆలయ అర్చకులు పోచంబొట్ల శంకర్ శర్మ తెలిపారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలుకుని 8గంటలకు స్వామి వారికి రుద్రాభిషేకం అష్టోత్తర పూజ 11గంటల నుంచి 1గంటల వరకు సత్యసాయి దివ్య వ్రతములు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంకాలం భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

# మార్నింగ్‌వాక్‌లో కూడా ప్రజాసేవ...

నార్కట్‌పల్లి , నవంబర్ 22 ప్రభాతవార్త



గత మూడు నెలలుగా మునుగోడు ఉప ఎన్నికల ప్రజారంతో పాటు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో తీరిక లేకుండా గడిపిన నియోజక వర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మంగళవారం తన సొంత మండల కేంద్రంలో నార్కట్‌పల్లిలో ఉదయాన్నే మార్నింగ్‌వాక్‌కు బయలు దేరి అనుచరులతో కలిసి ప్రజలను ఎంతో ఆప్యాయంగా పలకరించి ఆత్మీయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఉదయాన్నే స్వచ్ఛమైన వాతావరణంలో నడుస్తూ ఆరోగ్యం గురించి శ్రద్ధ వహిస్తూనే మండల ప్రజల బాగోగులు పట్టించుకుంటూ అందరినీ పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పలువురు నార్కట్‌పల్లిలో ట్రాఫిక్ చాలా ఇబ్బంది కరంగా మారిందని దీనికి ఏదైనా పరిష్కారం చేయాలని ఆయనను అభ్యర్థించగా త్వరలోనే రోడ్ల వెడల్పు మరియు సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.

# గ్రంధాలయ సభ్యత్వం

నార్కట్‌పల్లి , నవంబర్ 22 ప్రభాతవార్త

జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి సమక్షంలో పట్టణానికి చెందిన దుబ్బాక పావని శ్రీధర్ గ్రంధాలయ సభ్యత్వాన్ని తీసుకున్నారు. గ్రంధాలయాల అభివృద్ధికి ప్రజలు ముందుకు రావాలని ఈ సందర్భంగా రేగట్టె కోరారు. వారి వెంట షానవాజ్ ఖాన్, స్థానికులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**రామన్నపేట, నవంబరు22 ప్రభాతవార్త**

ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేస్తున్న లారి, ఆటో, క్యాబ్ తదితర రంగాల కార్మికుల సంక్షేమం బోర్డు ఏర్పాటు చేయాలని, ఈనెల 27,28,29 తేదిల్లో యాదగిరిగుట్టలో జరిగే ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం పిలుపునిచ్చారు. మంగళవారం రామన్నపేట కేంద్రంలో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బైక్‌ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలిని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రాకముందు ఎన్నో పోరాటాలు చేసి సాదించుకున్న 44 కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆయన ఆరోపించారు. యాదగిరిగుట్టలో ఏఐటియుసి రాష్ట్ర 3వ మహాసభలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా మొదటిరోజు 27న 10వేల మందితో భారి బహిరంగ సభ నిర్వహిస్తున్నామని బహిరంగ సభకు ఏఐటియుసి జాతియ కార్యదర్శి అమర్‌జీత్‌కౌర్ ,ఏఐటియుసి జాతియ నాయకులు హాజరవుతున్నారని 28,29 తేదిలలో యాదగిరి గుట్ట మున్సిపాలిటి కేంద్రంలో 600మంది ప్రతినిదులతో మహాసభ జరుగుతుందని ఆయన తెలిపారు. కావున 27న జరిగే భారి బహిరంగ సభకు జిల్లాలోని కార్మికులు అధికసంఖ్యలో తరలివచ్చి మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలకై నిర్ణయాలు తీసుకోబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, ఏఐటియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, ఉపాద్యక్షులు గొరిగె నరసింహ, బత్తుల సత్యం ,శివరాత్రి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నియోజకవర్గస్థాయి క్రీడాపోటీలు

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 22:**

ఇందిరాగాంధీ వర్థంతి సందర్భంగా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ అధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు మంగళవారం ఉత్కంఠబరితంగా ముగిశాయి. ఈసందర్భంగా ఫైనల్ మ్యాచ్‌లో అఖల భారత అయ్యప్ప సేవా సంఘం రాష్ట్ర నాయకులు మోహన్‌రావు గురుస్వామి, ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్‌లు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈక్రీడాపోటీల్లో పాఠశాల స్థాయి కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి అకాంక్ష స్కూల్, రెండవ బహమతి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల



హాలియా, బాలికల కబడ్డీలో బీసీ గురుకుల మొదటి బహుమతి, కస్తూర్బా రెండవ బహుమతి, బాలుర టెన్నికైట్‌లో తిరుమలగిరి జెడ్‌పీహెచ్ఎస్ మొదటి బహుమతి, హాలియా పబ్లిక్ స్కూల్ రెండవ బహుమతి, బాలికల టెన్నికైట్‌లో జెడ్‌పీహెచ్ఎస్ రాజవరం మొదటి బహుమతి, టైం స్కూల్ రెండవ బహుమతి, క్యారమ్ బాలురలో ది హాలియా పబ్లిక్ స్కూల్ మొదటి బహుమతి, జెడ్‌పీహెచ్ఎస్ తిరుమలగిరి రెండవ బహుమతి, బాలికల క్యారమ్స్‌లో అకాంక్ష స్కూల్ మొదటి బహుమతి, అక్షయ స్కూల్ రెండవ బహుమతి, బాలుర చెస్‌లో మొదటి బహుమతి బీసీ గురుకుల సాగర్, లక్ష్య స్కూల్ రెండవ బహుమతి, బాలికల చెస్‌లో అకాంక్ష స్కూల్ మొదటి బహుమతి, కెజీబీవీ హాలియా రెండవ బహుమతులను సాధించినట్లు నిర్వహాకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ,నియోజకవర్గ, మండల యువజనకాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, విద్యార్థులు అయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**కోదాడ రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త**

వాసవి కపుల్స్ క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పబ్లిక్ క్లబ్ సమీపంలో గుడిసెల్లో ఉండే పేదలు, వృద్దులు, మహిళలకు వాసవి కపుల్స్ క్లబ్ గౌరవ సలహాదారుడు సేకు శ్రీనివాసరావు సహకారంతో స్థానిక అరుంధతి హాస్టల్ ముందు 50 మందికి దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు ఝాన్సీలక్ష్మి, ఆర్‌సి చల్లా విజయశేఖర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీరంగం లక్ష్మణ్, చిత్రపు శ్రీను, జాయింట్ సెక్రటరీ చీదెళ్ల కోటేశ్వరరావు, కోశాధికారి ఉప్పలవంచు శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులు ఆదారపు మధుసూదన్‌రావు, కాళంగి వెంకటేశ్వర్లు, హాస్టల్ నిర్వాహకులు లింగయ్య, కాటేపల్లి నెహ్రూ, పలువురు వృద్దులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌సి చల్లా విజయశేఖర్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో కోదాడ వాసవి కపుల్స్ క్లబ్



ముందంజలో ఉందని, ఇటీవల పట్టణంలో జరిగిన రీకాన్ కార్యక్రమంలో బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు కోదాడ వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు బండారు శ్రీనివాసరావు, ఝాన్సీలక్ష్మికి ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## టీఆర్ఎస్‌లో పలువురి చేరిక

**తిరుమలగిరి సాగర్, నవంబరు 22,**

ప్రభాతవార్తః ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అధ్వర్యంలో మంగళవారం తిరుమలగిరి సాగర్ మండలం నేతాపురం గ్రామ సర్పంచ్ బాసిరెడ్డి కుమారి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి అయన మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్‌హాల్ పార్టీ కండువలు కప్పి సాదరంగా అహ్వానించారు. సర్పంచ్‌తో పాటు ముగ్గురు వార్డు మెంబర్లు, బీజేపీ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా





నాయకురాలు తదితరు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న పలు సంక్షేమ పథకాలకు ప్రజలు అకర్షితులై పార్టీలో చేరుతున్న ట్లు అయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, జడ్పీటీసీ అంగోతు సూర్యభాష్యానాయక్, వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జయరాంనాయక్, సర్పంచ్‌లు, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, బొల్లేపల్లి వెంకటరమణరాజు, చారి, నహీంపాషా, బుర్రి రామిరెడ్డి, కృష్ణారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలి

**అనంతగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త**

ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు నల్లగొండలో నిర్వహించే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని మ ండల కమిటీమంగళవారం కరపత్రాలను పంపిణీ చేసింది. సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర ంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాడి విజయం సాధించిందన్నారు. రాష్ట్రంలో వివిధ రైతు సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తు ం దన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతుల రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకుని రైతులు, వ్యవసాయ కూలీలకు పెన్షన్ ఇవ్వాలన్నారు. పంటల ఇన్స్యూరెన్స్ పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చి రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాదె కోటేశ్వర రావు, కబీర్‌దాస్, బట్టు లింగయ్య, సురభి లక్ష్మి, భిక్షం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ



**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 22:**

హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు మహితరుణ్ 10వ తరగతి, యువ లక్ష్మణ్ 9వ తరగతి, మంజునాథ్ 8వ తరగతిలు ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ బహుమతి పొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా మంగళవారం పాఠశాల డైరెక్టర్లు నిమ్మల లక్ష్మారెడ్డి, జలంధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

## 30 ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు చివరి అవకాశం

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 22:**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టీవోఎస్ఎస్) అధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు ఈనెల 30వ తేదీ చివరి అవకాశమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియా ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అడ్మిషన్లను పాఠశాలలో స్వీకరిస్తున్నట్లు పదో తరగతి లోపు చదువును మధ్యలో మానేసిన వారు రికార్డు సీటు, అధార్ కార్డు, పాస్ ఫోటోలను, ఇంటర్ అడ్మిషన్ పొందే వారు దపో తరగతి మెమో, టీసీ, అధార్‌కార్డు, ఫోటోలతో అడ్మిషన్లను పొందాలని సూచించారు. ఎదైనా వివరాల కోసం 9010750686 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## బాధిత కుటుంబానికి రూ. 40 వేల చెక్కు అందజేత



**తిరుమలగిరి సాగర్, నవంబరు 22, ప్రభాతవార్తః**

మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామానికి చెందిన జరుపుల తావుర్య అవు ఇటీవల విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. మృతి చెందిన అవుకు నష్టపరిహారంగా ప్రభుత్వంచే టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఏడీ జ్యోతికుమార్ చేతులమీదుగా రూ. 40 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మండల నాయకులు మేరావత్ నాగేందర్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే



**మునగాల, నవంబర్ 22 ప్రభాతవార్త**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కుటుంబాలకు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ రూ. 2.50 లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించి ప్రమాద భాదితులకు మంగళవారం పార్టీ నాయకుల ద్వారా అందజేశారు. అనంతరం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ మునగాల ప్రమాద ఘటన చాలా తీవ్రమైనది, భాదాకరమైనదన్నారు. గత ప్రభుత్వాల అసమర్ధత వల్లే 65వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. ప్రమాద భాదితుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున మెరుగైన వైద్యం అందించడంతో పాటు వారి కుటుంబాల్లో అర్హులైన పిల్లలకు గురుకులాల్లో సీట్లు ఇప్పించి చదివిస్తామన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. సర్వీస్ రోడ్డు సమస్యను కూడా వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మృతుల, క్షతగాత్రుల కుటుంబాలపై సమగ్ర నివేదిక అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్, సుంకర అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, యుగంధర్‌రెడ్డి, చింతకాయల ఉపేందర్, ఉడుం కృష్ణ, ఎల్‌పి రామయ్య, నల్లపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పేదింటి మహిళలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు కొండంత అండ అని ఆయన అన్నారు. 36 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. మహిళల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏ ప్రభుత్వం అమలు చేయని పథకాలు తెలంగాణ ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేసి మహిళా సాధికారతకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులంతా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, సింగిల్‌విండో చైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, తహసీల్దార్



నాగేశ్వరరావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, పేదింటి మహిళలకు కొండంత అండ



మునగాల నవంబర్ 22 ప్రభాతవార్త

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి మహిళలకు కొండంత అండ అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పేదింటి మహిళలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు కొండంత అండ అని ఆయన అన్నారు. మహిళల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏ ప్రభుత్వం అమలు చేయని పథకాలు తెలంగాణ ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేసి మహిళా సాధికారతకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులంతా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్, సుంకర అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, తొగరు రమేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయసాధనకు కృషి చేయాలి



నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త

అమరుల ఆశయసాధనకు కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. దివంగత కా ామ్రేడ్ బొంత శ్రీనివాసరెడ్డి వర్ధంతిని మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీనివాసరెడ్డి మృతి తీరని లోటన్నారు. మునగాల పరగణాలో పార్టీ బలోపేతానికి, యువత సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేశారన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరం వెంకటరెడ్డి, సైదా, వీరబోయిన వెంకన్న, ఖాజాభీ, దేవరం శ్యాంసుందర్‌రెడ్డి, దేవరం శ్రీనివాసరెడ్డి, పిడమర్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన అధికారులు

మునగాల, నవంబర్ 22 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాద భాదిత కుటుం బాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఆర్డీవో కిషోర్ కుమార్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరు, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలకు గురైన వారి వివరాలను గ్రామంలో 30 మంది భాదితుల అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ అందజేసిన ఆర్థిక సహాయాన్ని అదనపు కలెక్టర్ మోహన్‌రావు ఆధ్వర్యంలో భాదితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, టిఆర్ఎస్ నాయకులు కందిబండ సత్యనారాయణ, సుంకరి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు చీదెళ్ల వెంకట సురేష్ లక్ష్మీ చంద్రిక, మెట్టు శ్రీనివాసరావు, భద్రమ్మ, కొత్త వేణుబాబు, పద్మ, గెల్లా ప్రసాద్, లీలావతి, జితేంద్రప్రసాద్, రజిత, మహంకాళి హుస్సేన్‌రావు, విజయలక్ష్మి, శివకోటి ఆంజనేయులు, కామాక్షమ్మ, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, అప్పారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తా

కోదాడ రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై నూతనంగా నిర్మిస్తున్న లింగమంతుల స్వామి ఆలయాన్ని, ఆలయ పరిసరాలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. చెరువు కట్టపై ఆలయం భక్తికి, ఆహ్లాదానికి ప్రజలకు గొప్ప వరంగా నిలిచిపోతుందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఆలయాలు పూజకు, మనసుకు ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఆమెను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సైదిబాబు, చింతలపాటి శ్రీను, ముస్కు శ్రీనివాసరెడ్డి, కాంపాటి శ్రీను, ముస్తఫా, కొండలు, పుల్లయ్య, యాకయ్య, భూమా సైదులు, గుడి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీల ప్రారంభోత్సవం

కోదాడ టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను వైస్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చల్లా లక్ష్మీనర్సయ్య, కార్యదర్శి ఇమ్మడి సతీష్‌బాబు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్‌సి చల్లా విజయశేఖర్, జడ్‌సి జగిని ప్రసాద్, వంగవేటి లోకేశ్వరరావు, దేవాలయ కమిటీ చైర్మన్ జూకూరు అంజయ్య, గుడుగుంట్ల సాయి, రంగా కోటేశ్వరరావు, పత్తి నరేందర్, బండారు శ్రీనివాసరావు, ఆధారపు మధు, దేవరశెట్టి హనుమంతరావు, పాల్గొనా ్నరు.

## శాలివాహన సంఘం ఆర్థిక సహాయం

మునగాల, నవంబర్ 22 ప్రభాతవార్త

ఇటీవల జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన, మృతి చెందిన 16 కుటుంబాలకు గ్రామానికి చెందిన శాలివాహన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రూ. 64 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ అంతయ్య,

## కార్తీక వన భోజనాలు



నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాల - 2 కార్తీక మాసాన్ని పురస్కరించుకుని కార్తీక వన భోజన కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. పాఠశాల ఆవరణలో వివిధ రకాల చెట్లు ఏపుగా పెరిగి ఆకర్షణీయంగా ఉండడంతో అక్కడే వన భోజనాలు నిర్వహించారు. అదే విధంగా స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. వివిధ హోదాలలో విధులను సమర్ధవంతంగా నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, సిఆర్‌పి గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని నారాయణపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కోదాడ ఆర్డీవో ఎల్. కిషోర్‌కుమార్ పరిశీలించారు. వాతావరణం చల్లబడి జల్లులు వస్తున్నందున ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యంపై పట్టాలు కప్పి ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడే ఎగుమతి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలిచ్చారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సరస్వతి, ఎపిఎం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్



నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 8, 9, 10వ తరగతుల విద్యార్థులు టెస్ట్‌లో పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు సామినేని శ్రీనివాసరావు టెస్ట్‌ను ప్రారంభించి మాట్లాడారు. సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని, మూఢనమ్మకాలను విశ్వసించవద్దన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. గెలుపొందిన వారికి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఓరుగంటి రవి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులను పోటీల్లో ప్రోత్సహించేందుకు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి బహుమతులను ప్రకటించడంతో ఈ సందర్భంగా రవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కె మిరాజుద్దీన్, క్రాంతికుమార్, సుబ్రహ్మణ్యం, ఎస్‌కె అజ్మతుల్లా, కత్తి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, అహల్యాదేవి, పర్వతాలు, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయసాధనకు కృషి చేయాలి

నడిగూడెం, నవంబర్ 22 ప్రభాతవార్త

అమరుల ఆశయసాధనకు కృషి చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు సైదులు అన్నారు. బొంత శ్రీనివాసరెడ్డి వర్ధంతిని మంగళవారం సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీనివాసరెడ్డి మృతి తీరని లోటన్నారు. మునగాల పరగణాలో పార్టీ బలోపేతానికి, యువత సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, వీరాంజనేయులు, సయ్యద్ హుస్సేన్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాల అదుపు కోసమే కార్డెన్ సర్చ్

**భూదాన్‌పోచంపల్లి రూరల్, నవంబర్ 22 (ప్రభాతవార్త) :** జిల్లా వ్యాప్తంగా నేరాల అదుపు కోసమే ప్రతీ గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహిస్తామని డిసిపి నారాయణరెడ్డి అన్నారు. భూదాన్‌పోచంపల్లి మండలం లోని జిబ్లక్‌పల్లి గ్రామంలో డిసిపి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 132 మంది మహిళా, పురుష పోలీసులతో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన తనిఖీల్లో 15 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు, ఇద్దరు అనుమానితులు, ఇద్దరు రౌడీషీటర్లను అదుపులోకి తీసు కున్నారు. రెండు బెల్టు షాపులను గుర్తించి రూ.45 వేల విలువ గల మద్యం బాటిళ్లను స్వాదీనపర్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నేరాల కోసం పోలీస్ శాఖ సమృద్ధిగా పనిచేస్తుందని, గ్రామాల్లో వచ్చే ఇతర ప్రాంతాల అపరిచితుల వ్యక్తుల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ఎప్పటికప్పుడు పోలీసులకు సమా చారం అందిస్తుండాలని నేడు ముఖ్యంగా సమాజంలో సైబర్ నేరాల సంఖ్య ఎంతో ఎక్కువగా ఉందని, సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి ఉదయ్‌చందర్ రెడ్డి, చౌటుప్పల్ రూరల్ సిఐ మహేష్, రామన్నపేట సిఐ నూతిరాం, ఆలేరు ఎస్ఐ వెంకట్‌శ్రీను, నారాయణపురం ఎస్ఐ యుగెందర్, వలిగొండ ఎస్ఐ ప్రభాకర్, మోత్కూర్ జానకీరాంరెడ్డి, అడ్డగూడూర్ బిక్షం గౌడ్, సైదిరెడ్డి, ఏఎస్ఐ షఫిరుద్దిన్, కానిస్టేబుల్లు కృష్ణ, రాంనర్సింహ, మల్లేశ్, ముత్తయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# భూ పంపణి నిషేదం ఎత్తివేయాలి

**భువనగిరి, నవంబర్ 22 (ప్రభాతవార్త) :** మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేదం ఎత్తివేసి ప్రభుత్వ మిగులు భూములను భూమిలేని నిరుపేదలకు పంచాయలని, ఇళ్ల స్థలాలు ఇల్లు లేని పేదలకు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య భవన్ భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల 7వ మహాసభ సిలివేరు ఎల్లయ్య, కూకుంట్ల చొక్కకుమారి అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు వైఎస్ ప్రభుత్వం భువన గిరి మండలంతో పాటు జిల్లాలో ఐదు మండలాల్లో ప్రభుత్వ భూములను పంచ కూడదని, ఇండ్ల స్థలాలు ఇవ్వకూడదని ఆనాడు నిషేదం పెట్టారని, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక నిషేదాన్ని ఎత్తివేస్తామని చెప్పి నేటికి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా భూ పంపిణీ నిషేదం ఎత్తివేయకపోవడంతో ఆయా మండలాల్లో ప్రభుత్వ భూములు పేదల పంచడంలేదని ఇల్ల స్థలాలు కూడా ఇవ్వడంలేదని దీంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి స్థలం లేనివారికి 150 గజాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26,27 తేదిల్లో మోత్కూర్ పట్టణంలో నిర్వహిస్తున్న జిల్లా 2వ మహాసభలో కూలీ, భూమి, ఉపాధి, సంక్షేమం తదితర సమస్యలపై చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, బొల్లెపల్లి కిషన్, తోటకూరి యాదయ్య, కొండపురం ఆంద్రయ్య, పిట్టల సత్తయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



**మండల కమిటి ఎన్నిక...**

వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటిని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొల్లెపల్లి కిషన్, ఉపాధ్యక్షులుగా సిలివేరు ఎల్లయ్య, కూకుంట్ల చుక్కాకుమారి, ప్రధాన కార్య దర్శిగా పల్లెర్ల అంజయ్య, సహాయ కార్యదర్శిగా కొండాపురం యాదగిరి, నరాల చంద్రయ్య, అధికారిగా తెల్జీరి మాణిక్యం, కమిటి సభ్యులుగా కొండ మదుగు కావ్య, గోమారి పద్మ, చందుపట్ల అంజనేయులు, సిలివేరు బిక్షపతి, బొల్లెపల్లి పద్మ, సిరికొండ దాసు, సురుపంగ రవిలను ఎన్నుకున్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ జుడో బూతు జుడో

**భువనగిరి, నవంబర్ 22 (ప్రభాతవార్త) :** యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ జుడో బూతు జుడో కార్యక్రమాన్ని స్థానిక వివెరా కాన్ఫరెన్స్ హాల్‌లో యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ రా ష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతానికి బూతు స్థాయిలో బలపర్చడానికి యువజన కాంగ్రెస్ నాయకులు నడుంబిగించాలని మన దేశ ప్రధాని నరేంద్రమోడి సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానని, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇద్దరూ కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని, వీరిద్దరి మోసంతో నిరుద్యోగులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వెంటనే యువకులు అందికీ ఉద్యోగ అకాశం కార్యక్రమం చేపట్టి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎలిమినేటి సురేష్, పుట్ట గిరీష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల సుధాకర్, ఎల్లంకి పూజిత, జిల్లా ప్రధాన కార్యదర్శులు బత్తిని వరుణ్ గౌడ్, ముత్యాల మనోజ్, బద్దం వాసుదేవరెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిస్తి, నందరాజు, క్యాసగల్ల చందు, శ్రీలత, దయ్యాల శ్రీశైలం, బద్దుల నగేష్, రాపోలు మణి, కొంతం నవీన్, చిన్నపాక బాలస్వామి, బొజ్జ రవితేజ, సుమన్‌రెడ్డి, శివకుమార్, మందుల సురేష్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# పచ్చలకట్ల సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

**భువనగిరి, నవంబర్ 22 (ప్రభాతవార్త) :** స్థానిక భువనేశ్వరి సోమేశ్వరాలయంలో కార్తీకమాసం ముగింపు పురస్కరించుకుని స్వామివారికి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేక పూజలు, అన్నపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున స్వామివారి అభిషేకంలో పాల్గొని పువ్వులు, పండ్లు, దూప దీప నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కాలేరు లక్ష్మణ్, సురేష్, మాజి ఆలయ కమిటి చైర్మన్ కాలేరు వినోద్‌కుమార్, కొల్లూరి రాజు, నాగరాజు, దిల్‌జిత్‌సింగ్, మాయ ప్రభాకర్, పాముకుంట్ల రవీందర్, మహేష్ గౌడ్, సురేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాల అభివృద్ధికి 50 లక్షలు మంజూరు

**భువనగిరి, నవంబర్ 22 (ప్రభాతవార్త) :** మండలంలోని కేసారం గ్రామంలోని అంజనేయస్వామి ప్రాంగణంలో రామా లయం, శివాలయం నిర్మాణానికి దేవాదాయ శాఖ నుండి రూ.50 లక్షలు మంజూరు అయినట్లు టిఆర్ఎస్ జిల్లా నాయకులు గౌరారం నరేష్ తెలిపారు. వివరాలను పరిశీలిస్తే కేసారం గ్రామానికి చెందిన దాత పులిపాటి శేఖర్ రూ.10 లక్షలు మ్యాచింగ్ కాంట్రిబూషన్ చెల్లించ డంతో దేవదాయ శాఖ నుండి సిజిఎఫ్ నిదుల నుండి రూ.40 లక్షలు మంజూరైనట్లు మొత్తం కలిసి రూ.50 లక్షల నిధులతో శివాలయం, రామాలయం గుడి నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నిధుల మంజూరికి సహకరించి దేవాదాయ శాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రాకరణ్‌రెడ్డి, జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డికి ఘన సన్మానం

**భువనగిరి, నవంబర్ 22 (ప్రభాతవార్త) :**



ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి జన్మదినం సందర్బంగా మంగళవారం పలువురు ఆయనను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎలిమినేటి కృష్ణారెడ్డి జన్మదినం సందర్బంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జెడ్పి ముఖ్య కార్య నిర్వహణ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి, జెడ్పిటిసిలు, ఎంపిపిలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి అద్దాలు అందజేత

**భువనగిరి, నవంబర్ 22 (ప్రభాతవార్త) :**



ఈ నెల 17,18 తేదిల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్ భువనగిరిలో రోటరీ క్లబ్ సుమంత్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించగా 400 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వ హించారు. ఈ సందర్భంగా 35 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం కాగా మంగళవారం కంటి అద్దాలను వివేరా హోటల్ యాజ మాన్యం వారు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నద్ది వెంకట్‌రెడ్డి, వైద్య శిబిరాల నిర్వహణ కన్వీనర్ సుమంత్‌రెడ్డి, ఎండి.అనీఫ్ మెమన్, జిల్లాల కొండల్‌రెడ్డి, ఎస్.ఉపెందర్, ప్రభాకర్, సుమంత్ కంటి ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెల మృతి

**వలిగొండ, నవంబర్ 22 (ప్రభాతవార్త) :**



మండలంలోని అరూర్ గ్రామానికి చెందిన మర్రి చంద్రయ్య ఆరు గొర్రెలను నాలుగు కుక్కలు దాడిచేసి చంపివేశాయి. ఈ సందర్భంగా బాధితుడు చంద్రయ్య మాట్లాడుతూ రోజూ కుక్కలు గుంపులు గుంపులుగా సంచరించి గొర్రెల మందలపై కోళ్లపై దాడిచేసి చంపివేసినా పట్టించుకునే నాధుడే లేక నష్టపోతున్నామని అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కుక్కలబారి నుండి గొర్రెలను, మేకలను, కోళ్లను కాపాడాలన్నారు.

# కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**రామన్నపేట, నవంబరు22 ప్రభాతవార్త**

ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేస్తున్న లారి, ఆటో, క్యాబ్ తదితర రంగాల కార్మికుల సంక్షేమం బోర్డు ఏర్పాటు చేయాలని, ఈనెల 27,28,29 తేదిల్లో యాదగిరి గుట్టలో జరిగే ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం పిలుపు నిచ్చారు. మంగళవారం రామన్నపేట కేంద్రంలో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బైక్‌ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలిని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రాకముందు ఎన్నో పోరాటాలు చేసి సాదించుకున్న 44 కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను హరించి వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆయన ఆరోపించారు. యాదగిరిగుట్టలో ఏఐటియుసి రాష్ట్ర 3వ మహాసభలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా మొదటిరోజు 27న 10వేల మందితో భారి బహిరంగ సభ నిర్వహిస్తున్నామని బహిరంగ సభకు ఏఐటియుసి జాతియ కార్యదర్శి అమర్‌జీత్‌కౌర్ ,ఏఐటియుసి జాతియ నాయకులు హాజరవు తున్నారని 28,29 తేదిలలో యాదగిరిగుట్ట మున్సిపాలిటి కేంద్రంలో 600మంది ప్రతినిదులతో మహాసభ జరుగుతుందని ఆయన తెలిపారు. కావున 27న జరిగే భారి బహిరంగ సభకు జిల్లాలోని కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలువునిచ్చారు. ఈ మహాసభలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలకై నిర్ణయాలు తీసుకో బడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, ఉపాధ్యక్షులు గొరిగె నరసింహ, బత్తుల సత్యం ,శివరాత్రి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు ప్రతి ఒక్కరి పట్ల స్నేహ భావంతో మెలగాలి: ఎస్ఐ పి.పరమేష్

**పెద్దవూర, నవంబర్ 22 ప్రభాతవార్త:**



విద్యార్థినులు ప్రతి ఒక్కరి పట్ల స్నేహ భావంతో మెలగాలని ఎస్ఐ పి.పరమేష్ అన్నారు. మంగళవారం కెజివిబి స్కూల్‌లో ర్యాగింగ్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో తను అనుకున్న లక్ష్యాలు సాధించే విధంగా కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా చదవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని కష్టపడటం కాదు సబ్జెక్టులపైన ఇష్టాన్ని పెంచుకోవాలని విద్యార్థినిలకు సూచించారు. విద్యార్థినులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండి చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఇతరులను ర్యాగింగ్ చేసి వారి మనోభావాలను దెబ్బతీసేలా చూడ వద్దన్నారు. ప్రతి విద్యార్థిని తనకంటూ ప్రత్యేక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ దిశగా కృషి చేయాలనా న్నరు. ఎవరూ కూడా ఇతర విద్యార్థినులను చులకన భావంతో చూడవద్దన్నారు. 10వ తరగతి విద్యార్థినులు రాష్టంలో టాప్ ర్యాంక్ వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట హరిలాల్, వెంకట్రాం, కస్తూర్బా పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి పార్టీ శ్రేణుల్లో జోష్

**-ఎమ్మెల్యే బాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు**

**వేములపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములపల్లి మండలం మొల్కపట్నం, సల్కునూర్ గ్రామాలకు చెందిన 250మంది కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఉద్యమ పార్టీగా, అధికార పార్టీగా ఎంతో పురోగతి సాధించిందని రాష్ట్ర ప్రయోజనాలు ప్రజా సంక్షేమ కోసం సిఎం కెసిఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నా రన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ వైపు పరుగులు పెడుతున్నా రన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి మోసిన్ ఆలీ, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, మాడ్గులపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, సర్పంచ్‌లు చిర్ర మల్లయ్య యాదవ్, అంకెపాక రాజు, ఎంపిటిసి గడ్డం రాములమ్మ వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ పేరాల కృపాకర్‌రావు, మోహన్‌రెడ్డి, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలి

**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త**



మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని జిల్లా సాధన ఉద్యమ నాయకులు, ఎఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్‌ల అధ్వర్యంలో పట్టణంలోని హౌజింగ్ బోర్డులో నేతాజీ మెమోరియల్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిరవ్హించారు. మిర్యాలగూడ జిల్లా అయితే వచ్చే లాభాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాగా ఏరపడితే విద్య, వైద్యం సమస్యలు పరిష్కరమవుతాయని, జనాభా దామాషా ప్రకారం రిజరేషన్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీపతి శ్రీనివాస్, భీమ్లానాయక్, విద్యార్థులు హన్మంత్, చంద్రశేఖర్, దత్తు, చందు, గౌతమ్, చరణ్, యశ్వంత్, ఇందు, మల్లేశ్వరి, వెన్నెల, సౌజన్య, కీర్తన, సాయిపల్లవి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌తోనే గ్రామాలాభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే భాస్కరావు

**-టిఆర్ఎస్‌లో భారీ చేరికలు**

**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త**



టిఆర్ఎస్‌తోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వేములపల్లిమండలం మొల్కపట్నం, సల్కునూర్ గ్రామాలకు చెందిన 250మంది కాంగ్రెస్, బిజెపి పార్టీ కార్యకర్తలు టిఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని, పథకాల కొనసాగింపుకు ప్రజలంతా టిఆర్ఎస్‌ను అదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, జిల్లా కో-అప్షన్ సభ్యులు మోసిన్ అలీ, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, సర్పంచులు చిర్ర మల్లయ్య యాదవ్, అంకెపాక రాజు, మాజీ ఎఎంసి డైరెక్టర్ పేరాల కృపాకర్‌రావు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి: కొండల్

**చింతపల్లి(మిర్యాలగూడరూరల్), నవంబర్ 22 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక సారధి టీమ్ లీడర్ నాగిళ్ల కొండల్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం చింతపల్లిలో సంక్షేమ పథకాలపై అటపాటలతో ప్రజలకు వివరించినట్లు తెలిపారు. అనంతరం పాటలతో సంక్షేమ పథకాలైన రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, కెసిఅర్‌కిట్, పెన్షన్లు వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు షేక్ బాబా, ప్రతాప్, శ్రీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**మాడ్గులపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:**



ఈనెల 27,28,29 తేదీలలో నల్లగొండలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రెండవ రాష్ట్ర మహాసభలకు మాడ్గులపల్లి మండలంలోని అన్ని గ్రామాల రైతులు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను జయ ప్రదం చేయాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి, వేములపల్లి వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పోరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రెండవ రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించిన ప్రచారంలో భాగంగా మంగళవారం పోరెడ్డిగూడెంలో రెండవ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తంగెళ్ల నాగమణి, కుంచెం మమత, ఉటుకూరు మల్లారెడ్డి, నంద్యా ముత్తారెడ్డి, కొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపిపి శ్రీవిద్య జన్మదిన వేడుకలు

**మాడ్గులపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:**



మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు పోకల శ్రీవిద్య జన్మదిన వేడుకలను మంగళ వారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీవిద్య కేక్ కట్‌చేసి కార్యాలయ సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపిపి పోకల శ్రీవిద్య జన్మదినం సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సలహాదారు పోకల రాజు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, మండల ఇంజనీర్ రూపావత్ బాలునాయక్, టెక్నికల్ అసిస్టెంట్ యాదగిరితో పాటు ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

## యుఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి మునవత్ కోటేష్ నాయక్



*దేవరకొండ, నవంబర్ 22, ప్రభాతవార్త:*
విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని యుఎస్ ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి మునవత్ కోటేష్ నాయక్ అన్నారు, మంగళవారం దేవరకొండ పట్టణంలో జరిగిన యుఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు, ప్రైవేట్ కళాశాలలు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని పరీక్షల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, అధికారులు ఇంటర్మీడియట్ ప్రైవేట్ కళాశాలలతో కుమ్మక్కై ఫీజుల వసూళ్లకు సహకరిస్తున్నారని అధికారుల తీరు దారుణమని మండిపడ్డారు, ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు, వివిధ రకాల పేర్లతో విద్యార్థులను మానసికంగా వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు, పలుమార్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోక పోవడంతో కళాశాలల యాజమాన్యం చెలరేగి పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, అధికారులు ప్రైవేట్ కళాశాలల తీరుపై కఠిన చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, లేనియెడల విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు ప్రైవేట్ కళాశాలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమావత్ జగన్, నేనావత్ సంతోష్, రమేష్ , గణేష్, తదితరులు ఉన్నారు,

# విద్యార్థులు శ్రాసియ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



*తుంగతుర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త:*
విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్రీయ దృక్పథాని అలవర్చుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు, ఇలాంటి పోటీల ద్వారా విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెరగడంతో పాటు అభిరుచి పెరిగి విజ్ఞానం పొందుతుందని అన్నారు. మూఢనమ్మకాల పట్ల ఉన్న అపోహాలు తొలగిపోవాలని విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను చదవడం అలవాటు చేసు కోవాలని అన్నారు... పాఠశాల స్థాయి నుంచి సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని అన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో వివిధ పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారుతెలుగు మీడియం విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ రావులపల్లి మరియు ఇంగ్లీష్ మీడియం భాగంలో జడ్పీహెచ్ఎస్ గొట్టిపర్తి పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల విభాగం నుండి మండల కేంద్రం లోని మేరీ మదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల,రెసిడెన్షియల్ యాజ మాన్య పరిధిల పాఠశాలలు జిల్లా స్థాయికి సెలెక్ట్ కావడం జరిగినది. ఈ పాఠశాలలు నవంబర్ 27వ తారీఖున నిర్వహించే జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ కు హాజరు కావాలన్నారు ఈ కార్యక్రమంలో చెకుముకి నిర్వహణ కమిటీ మండల అధ్యక్షులు ఈ. గోపయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య. తో పాటు వివిధ పాఠశాలల సైన్స్ బోధించే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల సూచనలతో పంటలు సాగు చేయాలి

## కంపాసాగర్ శ్రాసవేత్త డాక్టర్ భరత్



*మోతె, నవంబర్ 22, ప్రభాతవార్త:*
వ్యవసాయ అధికారుల సూచనలతో పంటలు సాగు చేయాలని కంపాసాగర్ శాస్త్రవేత్త డాక్టర్ భరత్ ,లింగయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హుస్సేన బాధ గ్రామంలో భైరపంగు సుధాకర్ , వెంకటరెడ్డి రైతుల యొక్క పత్తి చేనులను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు పరిశీలించారు. వాతావరణ మార్పుల వలన కూడా వ్యవసాయంలో దిగుబడులు తక్కువ రావొచ్చని విత్తనాలు కొనేటప్పుడు రైతులు నాణ్యమైన విత్తనాలను వ్యవసాయ అధికారుల సూచనలతో కొనుగోలు చేయాలన్నారు. రైతులు కావేరి, కోరిజిన్, గంగా కావేరి పత్తి విత్తనాలు వేయగా మూడు ఎకరాలకు మూడు క్వింటాల పత్తి దిగుబడి వచ్చిందని రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి చేను ను పరిశీలించిన శాస్త్రవేత్తలు దిగుబడి తక్కువ రావడానికి గల కారణాలు అధికారులకు నివేదిక తయారుచేసి అందజేస్తామన్నారు. పంట నష్టపోయిన రైతులు తమకు న్యాయం చేయాలంటూ అధికారులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వాసు, ఏఓ అరుణ ఏఈఓ మౌనిక శాస్త్రవేత్త రాములమ్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# పిఎం కిసాన్ కోసం ఆధార్ లింక్ చేసుకోవాలి

## ఏడిఏ వీరప్పన్



*చందంపేట, నవంబర్ 22, ప్రభాతవార్త:*
మండల కేంద్రంలోని పీఎం కిసాన్ పెండింగ్ సంబంధించిన రైతులకు సంబంధించిన రైతులు పీఎం కిసాన్ కోసం ప్రతి రైతు బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ లింక్ చేసుకోవాలని దేవరకొండ ఏడిఏ వీరప్పన్ మంగళవారం మండలంలో పర్యటించి రైతులతో మాట్లాడారు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద వచ్చే ఆరువేల రూపాయలు రైతుల తమ తమ బ్యాంకు లో ఆధార్ లింకు చేసుకోవాలని కోరారు. మీసేవ కేంద్రాలకు వెళ్లి లింకు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు చేసుకోవాలని తమ ఫోన్ లో కూడా యాప్ డౌన్లోడ్ చేసుకొని చేసుకోవచ్చని అన్నారు బయోమెట్రిక్ కూడా జరుగుతుందని తెలిపారు. పోస్ట్ ఆఫీస్ లో కూడా రైతులు మన మండలంలో కంబాలపల్లి తెలే దేవరపల్లి మురుపునూతల చందంపేట సిఎస్సి సెంటర్లో కూడా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు ఎలాంటి సమస్యలు ఉన్న తమరికి సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోసుల కవిత అనంతగిరి. వ్యవసాయ అధికారి మల్లారెడ్డి ఏఈఓ అభిలాష్ వెంకట్ రెడ్డి సత్తయ్య రాములు వెంకట్ శ్రీను సతీష్ రాజు శంకర్ మల్లయ్య ఎల్లయ్య పుల్లయ్య వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయండి

*మోతె, నవంబర్ 22, ప్రభాతవార్త:*
ఈ నెల 26న నాన్ టీచింగ్ హాల్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యానగర్ హైదరాబాదులో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 26 నపోరాట దినోత్సవం నిర్వహించబోయే సభను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా సీనియర్ నాయకులు కంకణాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం మోతె మండల కేంద్రంలో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంకణాల శ్రీనివాస్ మాట్లాడుతూ.వికలాంగుల హక్కుల పోరాట సమితి నవంబర్ 26న పోరాట దినోత్సవం తో పాటు వికలాంగుల పెన్షన్ 6,000 రూపాయల పెంపు వికలాంగుల సంక్షేమ శాఖ స్వతంత్రత కోసం సహకార సంస్థ బలోపేతం పెండింగ్ డిమాండ్ల సాధనకై గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పోరాటానికే సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. వికలాంగుల అధిక సంఖ్యలో పాల్గొని ఆ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లికొండ వెంకన్న , మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు దున్నపోతుల కార్తీక్, పంది ఉప్పయ్య, ఏపూరి మైసూర్, ఉప్పల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ మోహన్ రావు

*మోతె, నవంబర్ 22, ప్రభాతవార్త:*
ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ మోహన్



రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మామిళ్లగూడెం, విబలాపురం గ్రామాల్లో ఐకెపి కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. 17% తేమ వచ్చిన ధాన్యం రాశులను కాంటా వెయ్యాలన్నారు. హమాలీల కొరత రాకుండా అవసరం మేరకు నియమించుకోవాలన్నారు. లారీలను అందుబాటులో ఉంచి కాంటావేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లలకు తరలించాలన్నారు. ట్రక్ షీట్ అందిన వెంటనే ట్యాబ్ లో నమోదు చేసి, రైతులకు దాన్యం డబ్బులు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రాంపతి,ఐ కేపీ నిర్వాహకులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*తుంగతుర్తి, నవంబర్ 22, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేసి పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు మంగళవారం బండ రామారం గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల దగ్గర పడుతున్న సందర్భంలో టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి తెలిసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ ని హ్యాట్రిక్ కి విజయానికి నాంది పలకాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన రమేష్ . గడ్డం ఉప్పలయ్య. పులుసు ఉప్పలయ్య. పోడేటి యాదగిరి. రామయ్య తో పాటు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలి

మర్రిగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త

ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని మ ండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర ంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. 1936లో ఏర్పడిన అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉద్యమ వారసత్వానికి పునికి పుచ్చుకుని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జమిందారీ, జాగీర్దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిందని, రైతు సంఘం నేడు వ్యవసాయ రంగంలో వస్తున్న సమస్యలపై పోరాడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం పోరాడి విజయం సాధించిందన్నారు. రాష్ట్రంలో వివిధ రైతు సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తు ందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతుల రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకుని రైతులు, వ్యవసాయ కూలీలకు పెన్షన్ ఇవ్వాలన్నారు. పంటల ఇన్సూరెన్స్ పథకాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా మార్చి రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొట్టం యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, సత్తయ్య, నీలకంఠం రాములు, గిరి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

చండూరు రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త

ఈ నెల 27, 28, 29 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఎఐటియుసి 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలపరాజు సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మహాసభల వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్పోరేట్ విధానాలు, కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం తిరుగుబాటు చేయాలన్నారు. ప్రభుత్వంలో అతి లాభదాయకంగా నడుస్తున్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అమ్ముతూ ఉంటే భవిష్యత్ తరాలకు ఏమీ మిగలదన్నారు. ప్రభుత్వ రంగం బలపడితేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించే ప్రభుత్వ రంగ విధానాలపై కార్మిక వర్గం, యావత్ ప్రజానీకం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల అధ్యక్ష, కార్యదర్శులు దోటి వెంకన్న, జెల శ్రీను, పగిడిమర్రి రవి, వెల్వర్తి లింగయ్య, నెల్లికంటి సత్యం, కూరాకుల నాగరాజు, బొడ్డు భిక్షం, కావలి రాజు, బొడ్డు రమేష్, మేతరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్టు ప్రకారం ర్యాగింగ్ చేయడం నేరం

నల్లగొండ టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్టు 1997 అమలులోకి వచ్చిందని, ఈ చట్టం ప్రకారం ర్యాగింగ్ చేయడం నేరమని, ర్యాగింగ్ చేసినట్లు కేసు నమోదైతే ఆరు నెలల నుండి మూడేళ్ల వరకు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, వ్యక్తిని అవమానపర్చుట, భయపెట్టి, భయం కలిగేటట్లు చేయుట, వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం వంటి అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయన్నారు. ర్యాగింగ్ ఒక విష సంస్కృతి అని, దానికి అందరూ దూరంగా ఉండాలన్నారు. తెలిసీ తెలియని వయస్సులో సిగరెట్, గుట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు. పోలీసులు అమలు పరుస్తున్న ఇండియన్ పీనల్ కోడ్ 1861లో అమలులోకి వచ్చిందని, అందులో ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు.



## అంతర కళాశాలల కబడ్డి పోటీలను ప్రారంభించిన ఉప కులపతి

నల్లగొండ టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

అంతర కళాశాలల కబడ్డి పోటీలను, అంతర విశ్వవిద్యాలయ కబడ్డి టీం ఎంపికలను ఎంజి యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ చొల్లేటి గోపాల్ ప్రారంభించారు. ప్రారంభానంతరం క్రీడాకారులతో నిర్వహణ, సదుపాయాలపై చర్చించారు. మహిళా విభాగంలో 14 జట్లు, పురుషుల విభాగంలో 13 జట్లు ఉంటాయని స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి తెలియజేశారు. హాఫ్ స్పీటీలో అత్యంత ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి విశ్వవిద్యాలయం టీంకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఆచార్యుల అల్వాల రవి, డాక్టర్ మురళి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, పాండురంగం, సంజయ్ సాహు, మల్లేష్, రంగీలా శ్రావణి, వెంకన్న, కొండల్‌రావు, జాఫర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

నల్లగొండ టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

స్వరాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో అన్ని రకాల క్రీడలకు నిధులను కేటాయిస్తూ ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎన్‌జి కళాశాలలో కెటిఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్వయంగా తాను ఆడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆయా క్రీడలలో నైపుణ్యం ఉన్న వారిని వెలికి తీసేందుకు ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్‌లు దోహదపడతాయన్నారు. ఈ టోర్నీ మొదటి బహుమతి రూ. 50,116, రెండవ బహుమతి రూ. 25,116 మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, నిర్వాహకులు అనాస్, కౌన్సిలర్లు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## భూస్వాముల చెర నుండి పేదల భూములను కాపాడాలి

కేతేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

మూసీ ప్రాజెక్టు నిర్మాణం జరిగే క్రమంలో 1956లో నిర్మాణ అవసర నిమిత్తం స్థానిక భూస్వాముల నుండి ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసింది. ఇట్టి భూమిని 2000 సంవత్సరంలో మండల పరిధిలోని బొప్పారం గ్రామంలోని 178 సర్వే నెంబర్ నుండి 214 సర్వే నెంబర్ వరకు 48 ఎకరాల్లో 96 మంది నిరుపేదలకు పట్టాలను ఇచ్చారు. చెట్టు పట్టాలను పొందిన రైతులు గత 22 సంవత్సరాలుగా సేద్యం చేస్తూ జాతీయ సంపద పెంపుదలలో ఉన్నారని, ఇటీవల ఈ రైతుల వరం గట్లను, నీటి పైప్‌లైన్‌లను ధ్వంసం చేశారని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు. ధ్వంసం చేసిన తునికేళ జగన్‌మోహన్‌రెడ్డి, కర్రం భిక్షంరెడ్డిల చెర నుండి తమ భూములను కాపాడాలని రైతులు పోలీస్, రెవిన్యూశాఖ అధికారులను కోరారన్నారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో మంగళవారం ఆయన సంబంధిత రైతులతో కలిసి మూసీ డిఇఇ చంద్రశేఖర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం జలంధర్, పోతేపాక విజయులు పాల్గొన్నారు.



## విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసిన ఏడుదొడ్ల బ్రదర్స్

నాంపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిని సోమవారం రాత్రి మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కిష్టరాయినిపల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి గురించి మంత్రితో మాట్లాడి నిరాశ్రయులకు న్యాయం జరిగేలా చూడాలని మంత్రిని కోరినట్లు వారు తెలిపారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మర్రిగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని అంతంపేట గ్రామంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి పథక చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. గ్రామానికి చెందిన గిరికి రూ. 18 వేలు, అంజలికి రూ. 32 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అయితగోని రాజు, హనుమంతు, సర్పంచ్ మాధవుని శేఖర్, ఎంపిటిసి బంతిలాల్, శంకర్, కట్టరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

చండూరు టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

చండూరు మున్సిపాలిటీ పట్టణ ముదిరాజ్ యువజన విభాగం నూతన కమిటీని మంగళవారం కుల పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు. యువజన విభాగం నూతన అధ్యక్షుడిగా నక్కపోతు సురేష్, ఉపాధ్యక్షుడిగా గంట విజయ్, తమ్మడగోని మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా పిట్టల వేణు, కోశాధికారిగా బొమ్మరగోని సైదులు, కార్యదర్శులుగా మన్నెం ప్రవీణ్, సోము రవి, వీరమళ్ల నాగరాజు, గండూరి శివ, ప్రచార కార్యదర్శిగా దొంతరగోని వెంకటేష్‌లు ఎన్నికయ్యారు.

## పౌష్టికాహారం పంపిణీ

నల్లగొండ టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త



గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ప్రిలిమినరి పరీక్షల్లో అర్హత సాధించి ఫిజికల్ పరీక్షలకు శిక్షణ పొందుతున్న సుమారు 1500 మంది అభ్యర్థులకు మంగళవారం ఆరవ రోజు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అయితగాని స్వామిగౌడ్, నాగులవంచ వెంకటేశ్వరరావు, దుబ్బా అశోక్, సుందర్, నూనె రవీందర్, మైనార్టీ నాయకులు హన్ను, రిటైర్డ్ వార్డెన్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పాదూరి ఇంద్రసేనారెడ్డి, పిఎ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశాల గడువు పొడిగింపు

నల్లగొండ టౌన్, నవంబర్ 22 ప్రభాతవార్త

ఓపెన్ స్కూల్ సొసైటీలో భాగంగా 2022-23 విద్యా సంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్ల గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యాసకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలని నిరసన

చిట్యాల రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న దళిత బంధు పథకంపై దళితులే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయడం లేదంటూ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో చాలా మంది దళితులు ఉన్నారని కొద్ది మందిని ఎంపిక చేసినట్లు తెలిసిందని, కొంత మందికే దళిత బంధు ఇవ ్వడం సరికాదని, అర్హులైన పేద దళితులందరికీ దళిత బంధును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ముందు దళిత మహిళలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో అర్హులు కానటువంటి వారిని దళిత బంధు పథకానికి లబ్దిదారులు చేసి ఎంపిక చేసినట్లు ఆరోపిస్తూ గ్రామంలో దళిత మహిళలందరూ ఏకమై పంచాయితీ కార్యదర్శి ఎం. కృష్ణయ్యతో వాగ్వాదానికి దిగారు. తమకు ప్రభుత్వం నుండి ఎలాంటి సమాచారం రాలేదని, ఎంపిక జరిగినట్లు తమకు తెలియదని, మహిళలకు ఆయన



నచ్చజెప్పారు. పలువురు మహిళలు మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా సామాజికంగా ముందుకు పోవడానికి ఆర్థిక ఇబ్బందులు తొలగించడానికి ప్రభుత్వం అందజేసే దళిత బంధు పథకాన్ని స్వాగతిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో కొంత మంది లబ్దిదారులకే అవకాశం కల్పిస్తుండడంతో రాజకీయ పైరవీలతో నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరిగే పరిస్థితి ఉందని వాపోయారు. గ్రామసభ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని, రాజకీయాలకతీతంగా అర్హులైన లబ్దిదారులకు పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి

చిట్యాల రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త

వట్టిమర్తిలో అర్ధాంతరంగా నిలిచిపోయి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఆయన సిపిఎం నాయకులు, మహిళలు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేసి నిర్మాణ పనులు చేపట్టినా అవి అరా ్ధంతరంగా నిలిచిపోవడం విచారకరమన్నారు. పేదల ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం ఏడెకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి పట్టాలిచ్చినా కూడా ఇప్పటి వరకు పేదలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని లేని పక్షంలో రాజకీయాలకతీతంగా ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శీల రాజయ్య, గ్రామశాఖ కార్యదర్శి బూరుగు శ్రీను, నాయకులు బూరుగు విజయ్‌కుమార్, నర్రా భిక్షంరెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు దశరథ, శివలింగం, జాల యాదగిరి, సిరపంగి లక్ష్మమ్మ, శ్యామల లక్ష్మి, యాదయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో వైభవంగా లక్ష బిల్వార్చన

హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త

పరమ పవిత్రమైన కార్తీక మాసం మాసశివరాత్రి సందర్భంగా మంగళవారం స్థానిక శ్రీపార్వతి భీమలింగేశ్వర స్వామి దేవస్థానంలో సహస్ర లింగార ్చన, లక్ష బిల్వార్చన పూజా కార్య క్రమం జరిగింది. ఉదయం 9 గంటల నుండి పట్టణంలో భక్తులు మారేడు పత్రిని ఊరేగింపు చేసి అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారికి సహస్ర లింగార్చన, లక్షబిల్వార ్చన పూజ నిర్వహించారు. ఆలయ చైర్మన్ కీతా మల్లికార్జున్‌రావు, కార్యనిర్వహణ అధికారి గుజ్జు ల కొండారెడ్డిల పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకము, నవగ్రహ, గణపతి, రుద్ర హోమములు నిర్వహించబడ్డాయి. సాయంత్రం మహిళ భక్తులచే లలిత సహస్రనామం, శివ సహస్రనామ స్తోత్ర పారాయణం, స్వామివారి పల్లకీ సేవ నిర్వహించబడ్డాయి. తదుపరి నీరాజన మంత్రపుష్పములు, భక్తులకు తీర్ధ ప్రసాద వినియోగాలు జరిగాయి. ఈ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ కీతా మల్లికార్జున్‌రావు, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ధర్మకర్తలు కంచర్ల శ్రీనివా స్‌రెడ్డి, వంకాయల పద్మావతి, ప్రతికంఠం భారతి, ఆసోదు శ్రీనివాస్, కోట సూర్యప్రకాశ్‌రావు, చిన్నం సురేష్, కోటేశ్వరరావు, వాసా శ్రీనివాసరావు, నర్సింహారావు, అశోక్, అర్చకులు రెంటాల సతీష్‌శర్మ, దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ, అర్చక బృందం పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ దళిత బంధు ఇవ్వాలి

చిట్యాల, నవంబర్ 22 ప్రభాతవార్త

అర్హులైన పేదలందరికీ, నిరుద్యోగ యువతకు దళిత బంధును వర్తింపజేయాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలలో భాగంగా గ్రామాలలో గల టిఆర్ఎస్ పార్టీ వారికే కాకుండా అర్హులైన వారందరికీ దళిత బంధు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంతకు ముందు కార్పోరేషన్ లోన్లు పొంది భూములు కలిగిన వారు ఆర్థికంగా ఉన్నటువంటి వారికి ఈ పథకాన్ని వర్తింపజేయకూడదన్నారు. ప్రతి గ్రామంలో ఒక ఐదుగురిని సెలక్టు చేసి దళిత బంధు ఇవ్వడం ద్వారా గ్రామాలలో అర్హులైన పేదలందరు కూడా పేదలుగానే మిగిలిపోతున్నారని, సరైన వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలు వినియోగించుకునేలా చూడాలి కానీ చాటలో తవుడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టినట్లుగా ఉందని వారు ఎద్దేవా చేశారు. గ్రామాల్లో సర్పంచ్‌లు తమ కుటుంబంలో ఒకరికి వారికి అనుగుణంగా ఆర్థికంగా డెవలప్‌మెంట్‌లో ఉన్నా గానీ వారిని ఎంపిక చేసి ధరఖాస్తు చేయడం విడ్డూరంగా ఉందని వారు అన్నారు.

# సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

చిట్యాల, నవంబర్ 22 ప్రభాతవార్త

సిఎం సహాయనిధి నిరుపేదల పాలిట వరమని, నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. 27 మంది లబ్దిదారులకు మంజూరు అయిన రూ. 12 లక్షల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ఆయన లబ్దిదారులకు అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలా మారిందని, ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయ నిధి నుండి సిఎంఆర్ఎఫ్, ఎల్‌వోసిల ద్వారా ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక చొరవ తీసుకుని సిఎం సహాయ నిధి ద్వారా తమకు అందించి ఆర్థిక సహాయానికి భాదిత కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.



# నేడు సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం

కొండమల్లేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలకేంద్రంలో దేవరకొండ, నాగర్జునసాగర్ రోడ్డు నేషనల్ హైవేలో నూతనంగా ఏర్పాటు సెంట్రల్ లైటింగ్‌ను దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ బుధవారం ప్రారంభిస్తున్నట్లు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, కొండమల్లేపల్లి సర్పంచి కుంభం శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ చౌరస్థాతో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సాయంత్రం ఐదు గంటలకు సెంట్రల్ లైటింగ్ ప్రాంభోత్సవంతో పాటు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానులు, నాయకులు, కొండమల్లేపల్లి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# లింగయ్య మృతి పార్టీకి తీరని లోటు

చిట్యాల, నవంబర్ 22 ప్రభాతవార్త

మండల సిపిఎం నాయకులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మద్ది లింగయ్య మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సిఐటియు నాయకులు నారబోయిన శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ ఆయన మరణించడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. లింగయ్య మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి తెలియజేశారు. లింగయ్య అంత్యక్రియలు బుధవారం చిట్యాలలో జరుగుతాయని వారు తెలిపారు.

# నిరుపయోగంగా ఉన్న నీళ్ల ట్యాంకును వినియోగంలోకి తీసుకురావాలి

చిట్యాల, నవంబర్ 22 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు విశ్వబ్రాహ్మణ కాలనీలో గతంలో నీళ్ల ట్యాంకు నిర్మించి దాదాపు 25 సంవత్సరాలు అవుతుంది. నేటికీ ఆ ట్యాంకుకు పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో ఆ నీళ్ల ట్యాంకు నియోపయోగంగా ఉంది. తక్షణమే నీటి పైప్ కనెక్షన్ ఇచ్చి వినియోగంలోకి తీసుకురావాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు చికిలంమెట్ల అశోక్ కోరారు. దాదాపు 20 ఇండ్లకు ఉపయోగపడే గతంలో ఎప్పుడో కట్టిన మురికి కాలువ మొత్తం శిథిలావస్థలో ఉండి మురికి నీరు అట్టి కాల్వ గుండా వెళ్లకుండా ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తూ దోమల భాదతో తట్టుకోలేక అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీకాంత్‌రెడ్డి, అమరోజు మదన్, మధుసూదన్, గుంటోజు యాదగిరి, రామాచారి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

చిట్యాల, నవంబర్ 22 ప్రభాతవార్త

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పెర్క శంకరయ్య, ఉస్కిల్ల భిక్షం, అదే గ్రామానికి చెందిన మరికొన్ని కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఇప్పే లక్ష్మణ్, ఇప్పే గోపాల్ మరో 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్, బిఎస్పీల నుండి టిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ దేశం సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛంధంగా పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. అభివృద్ధిప్రధాత కెసిఆర్‌కు మనమంతా అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల సత్తయ్య, ఎంపిటిసి గొలనుకొండ దశరథ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉస్కిల్ల నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు ఉయ్యాల క్రిష్టయ్య, మండలి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



# భేటీ బచావో బేటీ పడావో

**బాలికలకు ఉన్నత విద్యను చదివించాలి**

*చింతపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త*

చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామంలో స్థానిక జడ్‌పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఐసిడిఎస్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారిణి లావణ్యకుమారి మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. నేటికి మూఢ నమ్మకాలతో భ్రూణ హత్యలు కూడా జరుగుతున్నాయని వాటి పట ్ల మహిళలు దూరంగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం బాలికల కోసం చేపట్టే పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు సద్వినియోగపరుచుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. సమాజంలో అఘాయిత్యాలు చోటు చేసుకుంటున్నాయని ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ధరణిపతి రమణారావు, పాఠశాల ప్రదానోపాధా ్యయురాలు శరత్‌యామిని, వెంకటమ్మ, ఐసిడిఎస్ అధికారులు, సూపర్‌వైజర్లు, విదా ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ నాయకురాలు కట్కూరి సుగుణమ్మ మృతి బాదాకరం

*చింతపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త*

చింతపల్లి మండలపరిధిలోని గొడకొండ్ల గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ కట్కూరి సుగుణమ్మ మృతి చెందటం బాధాకరమని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఆమె మృతి వార్త తెలుసుకున్న వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ కార్యకర్త కట్కూరి సుగుణమ్మ నేడు మన మద్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట పలువురు చింతపల్లి మండల టిఆర్ఎస్ నాయకులుతోపాటు బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, పలు పార్టీల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. వీరి వెంట స్థానిక సర ్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, జిల్లా మహిళ శిశుసంక్షేమ శాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు పూల యాదయ్య, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గౌడ సంఘం నాయకులు వీరి మృతిపట్ల సంతాపంవ ్యక్తం చేశారు.



# బండికి సైడ్ ఇవ్వలేదని దాడి, రైతుకు తీవ్ర గాయాలు

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త*

మోటార్ సైకిల్‌కు సైడ్ ఇవ్వలేదని నేరేడుచర్లలో ఇరువురు వ్యక్తులు దాడి చేయడంతో గిరిజన రైతుకు తీవ్ర గాయాలైన సంఘటన జరిగినట్లు నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం ఈనెల 21న రాత్రి మఠంపల్లి మండలం జామ్లాతండాకు చెందిన రైతు బాణోతు బాలు తన ట్రాక్టర్ ద్వారా వరి ధాన్యంను తీసుకొని మిర్యాలగూడలోని రైస్‌మిల్‌కు అమ్మడానికి వెళుతున్నాడు. అదే సమయంలో గరిడేపల్లి మండలం కల్మల్‌చెరువు వద్ద ట్రాక్టర్ వెనుక నుండి ద్విచక్ర వాహనంపై వచ్చిన నేరేడుచర ్ల మండలం చిల్లేపల్లి గ్రామానికి చెందిన నన్నెపంగు శంభయ్య, నన్నెపంగు కిరణ్‌లు బండి సైడ్ విషయంలో బాలుతో గొడవ పడి దూషించి వెళ్లి పోయారు. బాలు మిర్యాలగూడకు వెళ్లే దారిలో నేరేడుచర్లలోని భారతి పెట్రోల్ బంక్ వద్ద డిజిల్ కొట్టిస్తుండగా తిరిగి ఆ ఇరువురు వ్యకు_ లు వచ్చి ట్రాక్టర్ పొగ గొట్టం తీసుకొని తలపై కొట్టడంతో తీవ్ర గాయమైనట్లు పేర్కొ న్నారు. బాలును కొడుతుండగా అతని అన్న బాణోతు ఓనా వచ్చి అడ్డుకోగా అతనిని కూడా గాయపరిచారని, బాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.

# విద్యార్థులు ర్యాగింగ్ పాల్పడితే కేసులు

*కొండమల్లేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త*

విద్యార్థులు ర్యాగింగు పాల్పడితే విద్యార్థులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా యస్.ఐ. నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులపై కేసులు నమోదు అయితే అట్టి విద్యార్థికి ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు రావని, వీసా, పాస్పోర్టులకు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. వాహనాలు అతి వేగంగా రాంగ్ రూట్ లో నడిపితే ప్రమాధాలు చోటు చేసుకుంటాయని



వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా జాగ్రత్తగా నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, అశోక్, గోవర్ధన్, టఖర్, పుష్పగిరి, అండులమ్మ, చిన్నాయక్, నాగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్య సంపదను కాపాడుతూ జీవనోపాధి పెంచుకుందాం

*చిట్యాల రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త*

తీర ప్రాంతం కలుషితం కాకుండా అందరం ఐక్యతతో మత్స్య సంపదను కాపాడుకుంటూ జీవనోపాధి పెంచుకుందామని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బుంగపట్ల తిమ్మయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నూతి వెంకటేష్ ముదిరాజ్, ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ ముదిరాజ్‌లతో కలిసి ఆయన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మత్స్య కార్మికులను బిసి డి నుండి బిసి ఎ కు మార్చాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. మత్స్య కార్మికులందరూ ఐక్యతతో మత్స్యకారుల హక్కుల కోసం పోరాడాలని వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు మోర సత్తయ్య, నాశబోయిన యాదయ్య, బుంగపట్ల సత్తయ్య, బైరగోని భిక్షం, పాలసీదారుల సంఘం అధ్యక్షులు మోర రాములు, ముదిరాజ్ కమిటీ సభ్యులు నూతి తిరుమలేష్, మోర రామరాజు, దేశగాని గణేష్, గుండెబోయిన ఆనంద్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

*మఠంపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త*

సిఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.44 వేల చెక్కును మంగళవారం కాల్వపల్లితండా గ్రామానికి చెందినఎంపిటిసి బాణోతు లక్ష్మి భరత్‌నాయక్ బాధితులకు అందజేశారు. గ్రామానికి చెందిన భూక ్య రవి ఇటీవల అనారోగ్య కారణాలచే ఆస్పత్రిలో చికిత్స పొందగా నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో సిఎం సహాయనిధి కింద ఆర్థిక సహాయం అందజేయాలని కోరగా స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, సిఎం సహాయ నిధి నుండి రూ.44 వేలు మంజూరు చేయించగా చెక్కును మంగళవారం రవి కుటుంబ సభ ్యలకు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాణోతు వీణానాయక్, బి.రాజేష్‌నాయక్, నాగచైతన్య, నాగేశ్వరరావు, భూక్య శ్రీను, బాబినాయక్, పాండునాయక్, ఎలమందనాయక్ తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మిన రసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నం సింహ స్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వామి వారి గరుడ వాహనసేవను క ్న్నుల పండువగా ని ర్వహించారు. ఈ సం దర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తం తు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొ ండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆం జ నేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

*కొండమల్లేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త*

గుండెపోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నాంపల్లి మండల పరిధిలోని పసూనూరు గ్రామాని చెందిన ఆకారపు యాదయ్య (40) నాంపల్లి, కొండమల్లేపల్లికి ఆటో నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ఈక్రమంలో ఆటోను నాంపల్లి నుండి కొండమల్లేపల్లి తీసుకువచ్చి హైదరబాద్ రోడ్డులో గల పాలశీతలీకరణ కేంద్రం ముందు ఆటో పార్కింగ్ చేసి అక్కడే ఆటోలో సెల్ ఫోన్ చూస్తూ ఉన్నట్టు ఉండి ఒక్క సారిగా అటో స్టీరింగ్‌పైనే పడిపోవడంతో చుట్టు పక్కల వారు వచ్చి గమనించేటప్పటికి చనిపోయాడు. మృతునికి గుండె పోటు రావచ్చునని అక్కడున్న వారు అనుమానిస్తున్నరు. యాదయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్నట్లు తెలిసిన వారు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

*చిట్యాల, నవంబర్ 22 ప్రభాతవార్త*

అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మున్సిపాలిటీలోని ఎంఎన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెళ్లి భారం కాకూడదనే సిఎం కెసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ప్రవేశపెట్టారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల ముఖంలో ఆనందం చూడాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమన్నారు. మహిళా సాధికారత, మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. పేదల సంతోషమమే సిఎం కెసిఆర్ లక్ష్యమని, అందరూ ఆత్మాభిమానంతో బతకాలన్నదే కెసిఆర్ ఆకాంక్ష అన్నారు. కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్, రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు లాంటి పథకాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపిపి కొలను సునీత, జడ్పీటీసి సుంకర ధనమ్మ, ఆవుల ఐలయ్య, పొన్నం లక్ష్మయ్య, మెండే సైదులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ, నవంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించబడు క్రిస్టమస్ 2022 వేడుకల కార్యక్రమంలో గౌరవ పురస్కారాలు పొందుటకు అర్హులైన క్రైస్తవ అభ్యర్థుల,సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి గోశిక బాలకృష్ణ తెలిపారు. సామాజిక సేవారంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యాభోదన,రచనారంగం, ఫైన్ ఆర్ట్స్,థియేటర్, క్రీడా రంగాలలో 5 సంవత్సరాలు పైబడి సేవలు అందించిన ప్రతిభ కనపరచిన క్రైస్తవులు, విద్యా, వైద్య, సామాజిక సేవా రంగాలలో 30 సంవత్సరాలు పైబడి సేవలు చేస్తూ ఉన్నటువంటి క్రైస్తవ సంస్థలు గౌరవ సత్కారము అందు కొ నుటకు అర్హులని ఆయన వెల్లడించారు. దరఖాస్తు చేయగోరు అభ్యర్థులు,సంస్థలు తమ నామినేషన్ కొరకు పాటించవలసిన నియమ నిభందనలు, మార్గధర్శకాల కొరకు,దరఖాస్తు నమూనాను అంతర్జాలము డబు ్లడ బ్లుడ బ్లు.టిఎస్సిఎంఎఫ్సి.ఇన్ నుంచి పొందవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను డిసెంబర్ 8 సాయంత్రం 5 గంటల లోగా జిల్లా మైనారిటీస్ సంక్షేమ కార్యాలయము, నల్లగొండలో సమర్పించాలని, ఈ అవకాశమును సద్వినియోగపర్చుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి గోశిక బాలకృష్ణ తెలిపారు.ఇతర వివరములకు చరవాణి నెంబర్: 9494345471 కు సంప్రదించాలన్నారు.

# మండలస్థాయి చెక్‌ముకి పోటీలు

కొండమల్లేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలకేంద్రంమైన కొండమల్లేపల్లిలో మంగళవారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్టును ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ఈటెస్ట్‌లో పాల్గొన్నారు. మండల స్థాయిలో తెలుగు మీడియం సంబంధించిన విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎంపిక కాగా, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సాయి సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎంపికయ్యారు. సైన్సు ఉపాధ్యాయులు జనార్దన్‌రెడ్డి, కొర్ర లోక్యానాయక్,



లింగారెడ్డి, నల్ల నరసింహ, నీరజ, సుధాకర్,పీజీ నరసింహారావు, శ్రీనివాసులు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,సైదులు, తస్లీమ్ పాల్గొన్నారు.

# ఫొటో 22 హెచ్‌ఎల్‌వై 3. పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఏఐటీయుసీనాయకులు

## ఏఐటీయుసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలిః పల్లా దేవేందర్‌రెడ్డి

హాలియా, ప్రభాతవార్త.

నవంబర్ 22ః ఈనెల 27, 28, 29 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐటీయసీ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హాలియాలోని హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్పోరేట్ విధానాలపై , కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం తిరుగుబాటు చేయాలన్నారు. అనేక పోరాటాలు చేసి జీవోలు సాధించుకున్నప్పటికీ అజీవోల మూలానా కార్మిక వర్గాలకు రావాల్సిన కనీస వేతనాలు అందలేదన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే కార్మికుల ప్రదర్శన, బహిరంగ సభలో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కుమ్మరికుంట శిఖామణి, ఎలిగి రామలింగయ్య, గుంజ అంకారావు, నాయకులు సత్యం, చింధె మాలాద్రి, కందుల సైదులు, నీలం వెంకటేశ్వర్లు, బోయ వెంకట్‌రెడ్డి, కొమ్ము కొండలు, పరిపూర్ణాచారి, బాలు, మణి తదితరులు పాల్గొన్నారు.




# మోడీ రైతాంగ వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలపై రైతులను సంఘటితం చేసి ఉద్యమాలను నిర్వహించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. స్థానిక పద్మశ్రీ ఫంక్షన్ హాల్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం ద్వితీయ మహాసభలు జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన అనతంరం మహాసభల్లో రైతు ఉద్యమాల్లో అరుమలైన వారికి నివాళ్ల అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అసమర్ధ విధానాలతో రైతులు దివాలాతీస్తుందన్నారు. దేశంలో సంపన్నులకు రూ.11 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన సర్కార్ కేవలం 16 కోట్ల మంది రైతులకు రూ.8 లక్షల రుణాలను అందించలేకపోయిందన్నారు. నల్లగొడం మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పేరుకుపోయిన రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బస్వాపురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నయంగా భూమిని కొనుగోలు చేసి అందించాలన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని కాల్వల్లో భూములు కోల్పోయిన రైతులకరు పరిహారం అందించాలన్నారు. పోడు భూములకు పట్టాలు చేయాలన్నారు. ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం అందించానల్నారు. ఈ మహాసభల్లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్, మాటూరి బాలరాజు, మంగ నర్సింహులు, చీరిక అలివేలు, బూర్గు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, గంగదేవి సైదులు, గునుగుంట్ల శ్రీనివాస్, బోయిని ఆనంద్, గూడూరు అంజిరెడ్డి, కందాడి సత్తిరెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.




# అయ్యప్ప దేవాలయంలో కొనసాగుతున్న నిత్య అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో బోరెం రాజశేఖర్‌రెడ్డి-రమ్య దంపతులు స్థానిక అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఏర్పాటు చేసిన అన ్నదాన కార్యక్రమం మంగళవారం 11వ రోజుకు చేరింది ఆలయ చైర్మన్ మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, భాస్కర్‌గుప్తా, ఆంజనేయులు, సుదీర్, అనిల్, సుదర్శన్, నాగరాజు, మురళి, గేదేశ్వర్‌రావు, అంనంతరామయ్య, రాజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శివ, వంశీ, రామకృష్ణ, కార ్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్, తోర్పునూరి నర్సింహా, మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, చొవ్వోజు మల్లేశంచారి, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్కా నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనిల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్ తదితరులున్నారు.



# డిండి వాసవీక్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక

డిండి, నవంబర్ 22 ప్రభాతవార్త



డిండి వాసవీ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం సోమశిలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షులుగా జూలూరు మహేష్, ఉపాధ్యక్షులుగా పోలా రాంబాబు, కార్యదర్శిగా బిక్కుమండ్ల వినోద్‌కుమార్, కోశాధికారిగా కాసం సురేష్, సహాయ కార్యదర్శిగా ఎలకుర్తి సంతోష్, కార్యవర్గసభ్యులుగా బిక్కుమండ్ల రాజు, ఇట్టె రాఘవేందర్, కె.మధు, కాసం నరేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో హనుమాండ్ల కేశవులు, గాదె కుమారస్వామి, కాసం రామస్వామి, బికుమాండ్ల రంగయ్య,పానుగంటి నర్సింహా, ఎలకుర్తి వేణుగోపాల్, సాయిబాబా, శ్రీధర్, మల్లేష్, దినకర్, పోల వెంకటేష్, జూలూరు వెంకటేష్, కోర్వి శేఖర్, కొత్ర మధు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

కట్టంగూర్, నవంబర్ 22 ప్రభాతవార్త



మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూరు నందు మంగళవారం జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు అవసరమైన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈకార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ సంస్థ ప్రోగ్రాం అధికారి జి.శ్రీనివాస్‌రెడ్డి, సంస్థ ఆడిటర్ కే.రామకృష్ణ, హైస్కూల్ హెచ్ఎం ఆర్.జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.జ్యోతి విద్యార్థులకు స్టడీమెటీరియల్,బాలికలకు అవసరమైన సామాగ్రిని అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ

కట్టంగూర్, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని పిఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండలానికి మంజూరైన కల్యాణలక్ష్మి,షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతులమీదుగా బుధవారం మధ్యాహ్నం 1గంటకు పంపిణీ చేయనున్నట్లు మండల తహశీల్దార్ గుగులోతు దేశ్యానాయక్, టిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు మంగళవారం విడుదల చేసిన వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

# మౌళిక సదుపాయాలను కల్పించాలని కమిషనర్‌కు వినతి

చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో పలు వార్డుల్లో మౌళిక సదుపాయాలను కల్పించాలని కోరుతూ మంగళవారం సిపిఐ నాయకులు మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చునగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, ఊడుత రామలింగం, బద్దుల సుధాకర్ యాదవ్, ఎస్ఎ.రహమాన్, దాసరి యాదయ్య, ఉబ్బు సుదర్శన్, నర్సింహా తదితరులున్నారు.



## వైభవంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవం

**మేళ్ళచెరువు నవంబర్ 22 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో, శ్రీమహిషాసుర మర్దిని సంతాన సోమేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ ఉత్సవములు అంగరంగ వైభవంగా జరిగాయి. మహాగణపతి ఆరాధన, సమస్త దేవీ దేవతలకు ఆహ్వానం, మాంగల్యధారణ, జిలకర బెల్లం, తలంబ్రాలు, మహానీరాజనములు, హారతులు, గుడిసేవలు, భజనలు, అన్నప్రసాద వితరణ, లక్షబిల్వార్చనలు, విశేష పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, పలు దేవాలయాలలో ఆకాశదీపోత్సవములు, పంచామృత అభిషేకమలు, విశేష అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, నరగిరినాధుని నర్సింహాచార్యులు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకానామ ఉత్సవం

**మేళ్ళచెరువు నవంబర్ 22 ప్రభాతవార్త**

స్థానిక శ్రీవీరబ్రహ్మేంద్రస్వామివారి ఆలయంలో కార్తీక సోమవారం నుండి మంగళవారం వరకు 24 గంటల ఏకానామ ఉత్సవం, దీపప్రార్ధనలు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో పదిలోజు శంకరాచారి, జనిగె వెంకటేశ్వర్లు, నందిశెట్టి తిరుపమ్మ, కొండారు వెంకటరమణ, డేరంగుల వెంకటేశ్వర్లు, చినరాతి పద్మ, కమతం చంద్రమ్మతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి అధిక ప్రాదాన్యత

**మేళ్ళచెరువు నవంబర్ 22 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో, అయ్యప్పస్వామి ఆలయంలో, ఇంకా పలు దేవాలయాలలో జరిగిన కార్తీక ఉత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిమాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. శానంపూడి దంపతులను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, గుజ్జుల కొండారెడ్డితోపాటు ప్రజా ప్రతినిధులు, ధర్మకర్తలు, ఆలయాల అర్చకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్

**తిరుమలగిరి నవంబర్ 22 ప్రభాతవార్త**

మండలంలోని వెలిశాల, బండ్లపల్లి గ్రామాలలోని ఐకెపి, పిఏసిఎస్ కేంద్రాలను తహసిల్దార్ రమణారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తేమ, తాలు లేకుండా శుభ్రం చేసుకొని కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు ఎ గ్రేడ్ రూ.2,060, బి.గ్రేడ్ రూ2040 పొందాలని ఆయన సూచించారు. రైతుల ధాన్యాన్ని కాంటాలు వేసి వెంట వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా చూడాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఏవో శ్రీనివాస్, కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులున్నారు.

## వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారిగా రాచకొండ విజయలక్ష్మి

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త**



వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారిగా నేరేడుచర్లకు చెందిన రాచకొండ విజయలక్ష్మి ఎన్నికయ్యారు. ఇటీవల నల్లగొండలో జరిగిన జిల్లా అంతర్జాతీయ వాసవిక్లబ్ జివి 104 సమావేశంలో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయలక్ష్మి 2014 నుండి వాసవి వనితాక్లబ్ ద్వారా విశేష సేవలు అందిస్తున్నారు. ఆమె ఇప్పటి వరకు నేరేడుచర్ల వనితాక్లబ్‌కు చార్టర్ ప్రెసిడెంట్‌గా, జోన్ చైర్మన్‌గా, రీజనల్ చైర్మన్‌గా, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గాపని చేస్తూ అట్టడుగు, నిరుపేద వర్గాల వారికి పలు సేవా కార్య క్రమాల ద్వారా సేవలందించారు. ఆమె చేపట్టినకార్యక్రమాలను గుర్తించి నేడు డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారిగా ఎన్నుకున్నారు. ఆమె వాసవి వనితాక్లబ్‌ల ద్వారానేకాకుండా పలు సంస్థల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించి పలు అవార్డులు అందుకొని మన్ననలు పొందారు. విజయలక్ష్మి ఎన్నిక పట్ల నేరేడుచర్ల వాసవి, వనితాక్లబ్‌లు, పలువురు ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమె మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## జిల్లా స్థాయి చెకుముకి టెస్ట్‌కు ఎంపికైన శ్రీవాణి విద్యార్థి

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త**




విద్యార్థులలో సైన్స్ ప్రతిభను వెలుగులోకి తీసే ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి టెస్ట్‌లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన మండలస్థాయి చెకుముకి టెస్ట్‌లో శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు టి.హారిణి, కె.హాసిని, వి.గౌతంలు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 27న హుజూర్‌నగర్‌లో నిర్వహించబోయే జిల్లా స్థాయి పోటీలను ఈ విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డితోపాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనవిజ్ఞాన వేదిక కార్యదర్శి శ్రీరాముల ఆంజనేయులు, ప్రముఖ న్యాయవాది సుంకర క్రాంతికుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాస్, బట్టు మధు, వివిధ పాఠశాలల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 22 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 20, 21 తేదీలలో నేరేడుచర్లలో నిర్వహించిన టిఎస్ యుటిఎఫ్ 4వ జిల్లా మహాసభలో రానున్న రెండు సంవత్సరాలకు గాను జిల్లా అధ్యక్షునిగా ఎస్.సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్.అనిల్‌కుమార్, జిల్లా ఉపాధ్యకులుగా పి.శ్రీనివాసరెడ్డి, కె. అరుణభారతి, జిల్లా కోశాధికారిగా వెంకటయ్య, జిల్లా కార్యదర్శులుగా ఎస్.కె. సయ్యద్, సిహెచ్.వీరారెడ్డి, ఎం.వెంకన్న, ఆర్. దామోదర్, ఆర్.శ్రీదేవి, ఆర్.రవీందర్, బి.పాపిరెడ్డి, ఎన్.నాగేశ్వరరావు, ఎస్. సోమయ్య, జె.కమల, వి.రమేష్, బి.ఆడం, ఆడిట్ కమిటి కన్వీనర్‌గా ఎం.సాంబయ్య, సభ్యులుగా టి.అచ్యుత జనార్ధన్‌రావు, అనిల్‌కుమార్, సిహెచ్.రమేష్, లక్ష్మీనారాయణ, రాష్ట్ర మహాసభల ప్రతినిధులుగా అనిల్‌కుమార్, సోమయ్య, శ్రీనివాసరెడ్డి, కె.అరుణ, వెంకటయ్య, సయ్యద్, వీరారెడ్డి, వెంకన్న, ఆర్.దామోదర్, ఆర్.శ్రీదేవి, రవీందర్, పాపిరెడ్డి, నాగేశ్వరరావు, ఎస్.సోమయ్య, జె.కమల, పి.రమేష్, సాంబయ్య, క్రాంతిప్రభ, జ్యోతి, జనార్ధన్‌రావు, ప్రత్యామ్నాయ ప్రతినిధులుగా డి.లాల్, పి.అనిల్‌కుమార్, సిహెచ్.రమేష్, జి.స్రవంతి, జి.వరలక్ష్మి, కె.జ్యోతిలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, పరిశీలకులుగా సిహెచ్‌రాములు వ్యవహరించారు.





## మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు

**తిరుమలగిరి నవంబర్ 22 ప్రభాతవార్త**



జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటి ఆద్వర్యంలో మున్సిపాల్టీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల ఎంఈవో ఐ.శాంతయ్య మాట్లాడుతూ చెకుముకి పోటీ పరీక్షలు విద్యార్థులకు శాస్త్రీయ విద్యా విధానానికి పెంపొందించుకోవడానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు కె.మల్లయ్య, జి.శ్రీనివాస్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**హుజూర్‌నగర్ నవంబర్ 22 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ మండలంలోని అమరవరం గ్రామంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్య క్రమంలో సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డిలతో కలిసి పాల్గొన్న హుజూర్‌నగర్ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి లబ్ధిదారులకు రూ.1 లక్ష12 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి నియోజకవర్గంలో సిఎంఆర్‌ఎఫ్ నిధుల ద్వారా కోట్ల రూపాయలను పేదలకు మంజూరు చేయిస్తున్నారని అన్నారు. వివిధ ప్రమాదాలకు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారికి చికిత్స కోసం ఎల్‌ఓసి రూపంలో లక్షల రూపాయలు మంజూరు చేయించి పేదల వైద్యానికి బాసటగా నిలబడుతున్నారని వివరించారు. నియోజకవర్గ కేంద్రంలో ఉన్నటువంటి ప్రాంతీయ వైద్యశాలలో, లింగగిరి ప్రాథమిక వైద్యశాలలో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన వైద్య సౌకర్యం కోసం పూర్తి స్థాయి సిబ్బంది నియామకానికి విశేష కృషి చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పేదలకు కార్పోరేట్ వైద్యం అందించడం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నూతనగా 12 వైద్య కళాశాలలను, వాటికి అనుబంధంగా ఆస్పత్రులను నెలకొల్పడంతోపాటు ఔషధాల కొరత లేకుండా చూడటం ద్వారా పేదలకు



మరింత వైద్యసేవలు అందించడానికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కంటి వెలుగుకార్యక్రమంతో అనేక మంది వృద్ధులకు కంటి చూపు ప్రసాదించారని తెలియజేశారు. కెసిఆర్ కిట్టు, అమ్మ ఒడి వంటి వినూత్న సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల సైదులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, వార్డుసభ్యులు మిరియాల రాదా శ్రీనివాస్, సిద్దం కవిత నాగరాజు, తేళ్ల సుగుణ నగేష్, టిఆర్ఎస్ నాయకులు కట్ట రామిరెడ్డి, హనుమంత్‌రెడ్డి, సురేష్, లబ్దిదారులు గాలం సైదమ్మ, గుంజ భవాని, కందుల నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా అయ్యప్ప పడిపూజ

పెన్‌పహాడ్, నవంబర్ 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామంలో నిమ్మల వెంకన్న ధర్మపత్ని నాగరాణి, ఇంటి ఆవరణలో అయ్యప్ప పడిపూజను వేద పండితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా నిర్వహించారు వేద పండితులు వేదమంత్రాలతో పూజను ప్రారంభించి అయ్యప్ప పడిపూజ, ప్రత్యేక వ్రతము విఘ్నేశ్వర,సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి,పూజ కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు ముందుగా 150 మంది అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు వారు మాట్లాడుతూ మాలాధారణ చేసి 41 రోజు నియమ నిష్ఠలతో ఉండే అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయటం అదృష్ట ఫలమని అన్నారు సాయం సమయం వేళలో అయ్యప్ప స్వామికి ఘనంగా నెయ్యాభిషేకం, పాలాభిషేకం, పన్నీర్ అభిషేకం, భస్మాభిషేకం, కుంకుమాభిషేకం, చందన అభిషేకం, తేనె అభిషేకం, పండ్ల అభిషేకం, నిత్య హారతి దర్శనంతో అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేశారు ఈ కార్యక్రమంలో గురుస్వాములు మేడారం సైదులు, చర్లపల్లి శ్రీను, వెంకటరెడ్డి, స్వాములు కరుణాకర్, రాఘవయ్య, సైదులు, కృష్ణయ్య, వీరయ్య, లింగాల అయ్యప్ప బృందం, వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, భక్త బృందం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు శ్త్రాసియ దృక్పథాన్ని అలవర్చుకోవాలి: ఎంఇఓ నకిరేకంటి రవి

పెన్‌పహాడ్, నవంబర్ 22, ప్రభాతవార్త:



విద్యార్థులు శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవాలని ఎంఇఒ నకిరేకంటి రవి అన్నారు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి జనవిజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ పరీక్షను పాఠశాల ప్రధానో పాధ్యాయులు మైలారపు వెంకన్న అధ్యక్షత నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అభిరుచి పెంపొందించుకోవడానికి ఇలాంటి పరీక్షలు దొహదపడతాయని అన్నారు అనంతరం మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల తెలుగు మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాజుల మల్కాపురం, ఇంగ్లీష్ మీడియం విభాగంలో బిసి గురుకుల పాఠశాల సింగారెడ్డి పాలెం విద్యార్థులు ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయికి ఎంపిక చేయబడ్డారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనపహాడ్ , టి ఎస్ ఎం ఎస్ అనాజపురం విద్యార్థులు ద్వితీయ స్థానం పొందారు. వీరందరికీ ఎంఇఒ చేతుల మీదుగా మేమేంటోలు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు బహుమతులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని చీదెళ్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ మేకల రాజశేఖర్ అందించిన సహకారాన్నీ అభినందించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి. జమాల్ షరీఫ్,ఎస్. ఉపేంద్ర, జి.వెంకటేశ్వర్లు,పి. వెంకటేశ్వర్లు, పులుసు యాదగిరి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మల్లికార్జున స్వామి ఆలయంలో వైభవంగా శివ కళ్యాణం

నాగార్జునసాగర్, నవంబర్ 22 ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని కృష్ణ నదీ తీరాన ఉన్న కాత్యాయిని ఏలేశ్వర మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా మంగళ వారం నాడు శివ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో వెల్లంకి కృష్ణశాస్త్రి, అర్వపల్లి కృష్ణతేజ శర్మ, విశ్వనాథశాస్త్రిల మంత్రోత్సరణలతో శివ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణంలో కిషోర్, నాగేశ్వర్‌రావు, రాహుల్‌యాదవ్, నర్సింగరావు, కిరణ్‌కుమార్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి రుణాలు వెంటనే మంజూరు చేయాలి

### -ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

సూర్యాపేట, నవంబర్ 22, ప్రభాతవార్త:

అర్హులైన వారికి రుణాలు వెంటనే మంజూరు చేయాలని రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లో జిల్లా స్థాయి రివ్యూ కమిటీ బ్యాంకర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్న వ్యవసాయ తదితర రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించి జిల్లా ఆర్థిక ప్రగతిలో భాగస్వామ్యం కావాలన్నారుజిల్లాలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులందరికీ రుణాలు అందించి సహకరించాలని తెలిపారు. స్వయం ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకునే పాడి పశువులకు సంబంధించిన రుణాలను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చేయువ పారిశ్రామికవేత్తల రుణాలను జాప్యం చేయరాదని




వారికి వెంటనే రుణాలు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో వ్యవసాయ రుణాలకు రూ. 2452. 40 కోట్లకు గాను 948 . 33 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని వ్యవసాయ రంగానికి తక్కువ శాతం లో వ్యవసాయ రుణాలు మంజూరు చేయడంలో గల కారణాలను బ్యాంకర్లను అడిగి తెలుసుకున్నారు యువతకు విద్య రుణాల క్రింద రూ.58.56 కోట్ల గాను రూ. 15. 33 కోట్లు రుణాలు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని బ్యాంకర్లు యువతను ఇంకా ప్రోత్సహించాలని కోరారు. గృహ రుణాల క్రింద రూ.249. 21 కోట్ల గాను రూ.146.46 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ.150 కోట్లకు గాను రూ.151.65 కోట్ల రుణాలు మంజూరు చేసి లక్ష్యాలను అధిగమించారని పేరొన్నారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ బాపూజీ, ఎస్ బి ఐ రీజి నల్ మేనేజర్ కృష్ణ మోహన్,జిల్లాలోని వివిధ బ్యాంక్ శాఖల మేనేజర్లు , ఫీల్డ్ మేనేజర్లు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా పిల్లలమర్రి

### -ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్



సూర్యాపేట, నవంబర్ 22, ప్రభాతవార్త:

కాకతీయుల కాలం నాటి చారిత్రాత్మక దేవాలయాలు కలిగిన పిల్లలమర్రి జిల్లా కేంద్రంలో విలీనమై మంత్రి జగదీశ్ రెడ్డి సహకారంతో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం కార్తీక మాసం మాస శివరాత్రి పురస్కరించుకొని శ్రీ మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయం ఎదుట జరిగిన శివపార్వతుల కళ్యాణ



మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. రాను రాను ప్రజల్లో భక్తి భావం పెరుగుతుందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవాలయాల్లో పూజాది కార్యక్రమాలు, వసతులు మెరుగుపరచుకోవాలని దేవాలయ కమిటీకి సూచించారు. చిన్ననాటి నుండి శివరాత్రి వేడుకలకు పిల్లలమర్రి దేవాలయాలకు వచ్చేదని గుర్తు చేసుకున్నారు. చారిత్రక సంపదను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ, ఎన్డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ వల్లలసైదులు యాదవ్ కౌన్సిలర్లు వట్టే రేణుఖ, సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ, జాటోత్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. శోభాయమానంగా కళ్యాణం కార్తీక మాసం మాస శివ రాత్రిని పురస్కరించుకొని శ్రీ మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయం ముందు శివపార్వతుల కళ్యాణం శోబాయమనంగా జరిగింది. గ్రామ పురోహితులు పులి హరిప్రసాద శర్మ ఆధ్వర్యంలో కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ ఉత్సాహకర వాతావరణంలో కళ్యాణ తంతు నిర్వహించారు. అనంతరం భక్తులచే స్వామివార్లకు తలంబ్రాలు పోయించి కార్యక్రమంలో భాగస్వామ్యం చేశారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను గ్రామ పుర వీధుల్లో సాంప్రదాయబద్ధంగా ఊరేగింపు చేశారు. అన్నదానం శివపార్వతుల కళ్యాణం అనంతరం దేవాలయం ఎదుట దాతల సహకారంతో అన్నదానం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమల్ల అన్నపూర్ణ ,కోడి లింగయ్య, ఎర్రంశెట్టి ఉపేందర్, వేమవరపు నరేష్, ఉప్పల సొడయ్య, సోమగాని యాదగిరిలు అన్నదానానికి సహ కరించినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ వెల్లడించారు. భారీగా తరలివచ్చిన భక్తజనం శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి సూర్యాపేట పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. శివాలయంలో స్వామి వార్లకు నిర్వహించిన అభిషేకంలో పాల్గొని కళ్యాణ మహోత్సవంను తిలకించారు. భారీగా భక్తుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల రద్దీతో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా సూర్యాపేట రూరల్ పోలీసులు చర్యలు తీసుకున్నారు.

## పేదలకు ఇందిరమ్మ పేరుతో ఇండ్లు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ది

సూర్యాపేట, నవంబర్ 22, ప్రభాతవార్త:

పేదలకు ఇందిరమ్మ పేరుతో ఇండ్లు నిర్మించి ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ దని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని వార్డులలో వార్డు వార్డుకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ గ్రామం, ఇందిరమ్మ కాలనీ పేరుతో 10 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో సూర్యాపేట నియోజకవర్గ వ్యాప్తంగా 25వేల ఇండ్లు సూర్యాపేట పట్టణం లోనే 4 000 ఇండ్లు పంపిణీ చేశామని తెలిపారు. దసరా పండుగ వస్తే కూతురు అల్లుడు ఈ డబ్బా ఇంట్లో ఎలా ఉంటారని టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తానని ప్రగల్భాలు పలికిన సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ఎటు పోయిందని విమర్శించారు. సూర్యాపేట పట్టణంలో కేవలం



191 ఇండ్లు మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపు కున్నాడని ఆరోపించారు. సూర్యాపేట పట్టణంలో ఈ తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధి పై మంత్రి జగదీశ్వర్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు . టిఆర్ఎస్ నాయకులకు ఇండ్లకు నీళ్లు రాకుండా మరుక్షణమే నీరు తెప్పించు కుంటున్నారని మరి ఇక్కడ ఉన్న వార్డు ప్రజలు మనుషులు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డుల్లో రోడ్ల నిర్మాణం కాలువల నిర్మాణం లేదని పింఛన్లు రేషన్ కార్డులు ఏ ఒక్కరికి కొత్తగా రాలేదని తెలిపారు ప్రజల సమస్యలపై టిఆర్ఎస్ నాయకులు దృష్టి సారించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.